# బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ ఘనంగా జయంతి వేడుకలు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా కామారెడ్డి పట్టణంలోని ఆర్ అండ్ బి కార్యాలయం ఎదురుగా గల చాకలి ఐలమ్మ విగ్రహం బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ జయంతి ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ముఖ్య అతిథిగా హాజరై చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విక్టర్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ చందర్లు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చాకలి ఐలమ్మ తెలంగాణ రైతాంగ పోరాటానికి ప్రతీక అని బహుజన సమాజానికి ధైర్యం, పోరాటస్ఫూర్తి నింపిన మహనీయురాలు. ఆమె త్యాగం, వీరస్వభావం తరతరాలకు ఆదర్శం" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జయరాజ్ , సహాయ బీసీ అభివృద్ధి అధికారి చక్రధర్, బహుజన సంఘాల నాయకులు కొత్తపల్లి మల్లయ్య, రాజయ్య, శ్రీకాంత్, స్వామి, పవన్, అశ్వక్, నరేష్, టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు వెంకటరెడ్డి, కార్యదర్శి నాగరాజు, బీసీ సంఘం నాయకులు శివరాములు, శంకర్, రజక సంఘం నాయకులు, జిల్లా అధికారులు మరియు పలువురు ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొన్నారు.



# వేములవాడలో సద్దుల బతుకమ్మ వేడుకలకు కేంద్రమంత్రి బండి సంజయ్‌కు ఆహ్వానం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో శనివారం జరగబోయే సద్దుల బతుకమ్మ వేడుకలకు కేంద్ర హెూంమంత్రిత్వ శాఖ రాష్ట్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ని బీజేపీ నాయకులు మర్యాద పూర్వకంగా ఆహ్వానించారు ఈ సందర్భంగా శుక్రవారం వేములవాడ బీజేపీ పట్టణ అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు రేగుల రాజ్‌కుమార్ బచ్చు వంశీ వాసం మల్లేశం యాదవ్ జవ్వాజి శేఖర్ రేగుల శ్రీకాంత్ కీసర యశ్వంత్ తదితరులు బండి సంజయ్‌ను కలసి వేడుకలకు విచ్చేయాలని కోరారు.వారు మాట్లాడుతూ సద్దుల బతుకమ్మ వేడుకలు తెలంగాణ సాంప్రదాయానికి ప్రతీకగా మహిళల ఆరాధన ఉత్సవంగా ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహించబడుతున్నాయని తెలిపారు ఈ ఏడాది వేడుకలను మరింత వైభవంగా భక్తి శ్రద్ధలతో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని పేర్కొన్నారు.కేంద్రమంత్రి బండి సంజయ్ కూడా ఆహ్వానాన్ని స్వీకరించి వేడుకల్లో పాల్గొనేందుకు హామీ ఇచ్చినట్లు బీజేపీ నాయకులు తెలిపారు. సద్దుల బతుకమ్మ సందర్భంగా వేములవాడ పట్టణంలో భారీగా భక్తులు మహిళలు %వ%ప్రజలు పాల్గొంటారని తెలిపారు.



# తెలంగాణ గోదావరిలో ఉధృత వరద నీటి ప్రవాహం

## బాసర, కందకుర్తి వద్ద నది ప్రవాహాన్ని పరిశీలించిన పోలీస్ కమిషనర్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

మహారాష్ట్ర ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా గోదావరి నదిలోకి భారీగా వరదనీరు వచ్చి చేరుతోంది. దీనివల్ల నిజామాబాద్ జిల్లా బోధన్ డివిజన్ పరిధిలోని నవీపేట్ మండలం యంచ గ్రామ సమీపంలో గల బాసర గోదావరి బ్రిడ్జిని, అదేవిధంగా రెంజల్ మండలం కందకుర్తి బ్రిడ్జి వద్ద వరద ఉధృతి పెరిగింది. ఈ నేపథ్యంలో నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య ఈ ప్రాంతాల్లో వరద పరిస్థితిని స్వయంగా పర్యవేక్షించి వాతావరణ శాఖ హెచ్చరికల మేరకు రాబోయే 2-3 రోజుల్లో మరింత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు.

వరద ఉధృతి అధికమయ్యే అవకాశం ఉన్నందున నది పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, నది సమీపనికి ఎవరూ వెళ్లవద్దని సూచించారు. అత్యవసర సమయంలో డయల్ 100, పోలీస్ కంట్రోల్ రూమ్ 87126-59700, లేదా నవీపేట్, రెంజల్ పోలీస్ స్టేషన్లను సంప్రదించాలని సూచించారు. ఈ పర్యటనలో స్థానిక పోలీస్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.





# సద్దుల బతుకమ్మ ఏర్పాట్లపై బిఆర్ఎస్ సీనియర్ నాయకుల సమావేశం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి రాజు పట్టణ మాజీ కౌన్సిలర్లు బిఆర్ఎస్ సీనియర్ నాయకులతో మీడియా సమావేశం తెలంగాణలోనే మహిళలకు అతిపెద్ద పండుగ బతుకమ్మ పండుగ వేములవాడ పట్టణ ప్రజలకు ఆడబిడ్డలకు మా నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు వేములవాడ లోనే ఎంతో ప్రత్యేకంగా మూల వాగు బతుకమ్మ తెప్ప వద్ద ప్రజా ప్రభుత్వం ఏర్పాటుచేసిన బతుకమ్మ ఏర్పాట్లను పరిశీలించిన మాజీ చైర్పర్సన్ నాయకులు మహిళలపై చిన్నచూపు చూస్తున్న ప్రజా ప్రభుత్వం కెసిఆర్ గారి 10 ఏళ్ల పాలనలో బతుకమ్మకు పెద్దపీట వేములవాడ లో ఏడు రోజులకే ప్రత్యేకంగా ఇక్కడ సద్దుల బతుకమ్మ జరుగుతుంది

గత మున్సిపల్ పాలకవర్గంలో ప్రత్యేకమైన ఏర్పాట్లు చేసి దాదాపుగా ప్రతి వార్డులో 50 కి పైగా విద్యుత్ దీపాలన ఏర్పాటు చేసి మహిళలందరూ ఆడుకునేందుకు ప్రత్యేకమైన బతుకమ్మ స్థలాలను కూడా ఏర్పాటుచేసి ఎంతో ప్రతిష్టాత్మకంగా పనులు చేశామని దాదాపుగా 30 లక్షలకు పైగా నిధులు సమకూర్చి ఆనాడు మరి మహిళలకు అన్ని విధాల ఏర్పాట్లను చేస్తే ఇప్పుడున్న ప్రజా ప్రభుత్వం బతుకమ్మపై చిన్నచూపు చూసి మరి తెలంగాణ ఆడబిడ్డకు ఇలా చేయడం ఏంటని ఆమె ప్రశ్నించింది కెసిఆర్ ప్రభుత్వంలో బతుకమ్మ చీరలను పేద మధ్యతరగతి ప్రజలకు అందేలా చూశారని మరి నేడు చూస్తే ఇందిరమ్మని బతుకమ్మ చీరలకు పేర్లు పెట్టి చివరికి బతుకమ్మ చీరల పంపిణీలో కూడా జాప్యం చేసి పేద తరగతి ప్రజల పై చిన్న చూపు చూడడం ఇదేనా ఇందిరమ్మ ప్రభుత్వం అని ఆమె నిలదీశారు అనంతరం బతుకమ్మ తెప్ప వద్ద ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేసిన పనులను పరిశీలించి మహిళలకు ప్రధానమైన బతుకమ్మ పండుగకు ఏర్పాట్లలో ఎలాంటి లోపం జరగకుండా చూడాలని మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి స్థానిక అధికారులకు





ప్రభుత్వానికి సూచించారు ఈ సమావేశంలో పట్టణ ప్రధాన కార్యదర్శి క్రాంతి కుమార్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు మారం కుమార్ జోగిని శంకర్ సిరిగిరి చందు నరాల శేఖర్ గోలి మహేష్ నాయకులు నీలం శేఖర్ కొండ కనుకయ్య, ముద్ర కోల వెంకన్న, వెంగళ శ్రీకాంత్ గౌడ్ నీరటి మల్లేశం గుడిసె సదానందం వాసాల శీనివాస్ అంజద్ పాషా పైడి శ్రీనివాస్ చేపూరి రవి సందీప్ ప్రేమ్ చారి ఉమర్ దేవరాజ్ నాయకులు తదితరులు ఉన్నారు

# సింగూర్ ప్రాజెక్టుకు భారీ వరద

- లక్ష క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల..
- మంజీరా, గోదావరి ఉగ్రరూపం.. పర్యాయక ప్రాంత ప్రజలు అప్రమత్తం ఉండాలని అధికారుల ఆదేశాలు
- ప్రమాద సైరన్ మోగించిన ఇరిగేషన్ శాఖ అధికారులు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

ఎగువ భాగంలో కురుస్తున్న భారీ వర్షాల వల్ల సంగారెడ్డి జిల్లా పుల్కల్ శివారులోని సింగూర్ ప్రాజెక్టుకు భారీ వరద వచ్చి చేరుతుంది. గత వారం రోజులుగా సంగారెడ్డి జిల్లాలో తో పాటు, కర్ణాటక రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలు వల్ల సింగూర్ ప్రాజెక్టుకు భారీ ఎత్తున వరద చేరడంతో, శుక్రవారం రాత్రి 7 గంటలకు ప్రమాద సైరన్ మోగించారు ఇరిగేషన్ శాఖ అధికారులు.సింగూర్ ప్రాజెక్ట్ నుడి 100000 క్యూసెక్కులు నీరు విడుదల దిగువ విడుదల చేస్తున్నారు. దీనివల్లమంజీరా, గోదావరి నదులు ఉగ్రరూపం దాల్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇప్పటికే ఒకవైపు మంజీరా నది, మరొకవైపు మహారాష్ట్రలో కురుస్తున్న భారీ వర్షాల వల్ల, తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా నిజామాబాద్ జిల్లా రెంజల్ మండలం కందకుర్తి వద్ద గోదావరి ప్రవహిస్తుంది. ఇప్పటికే గోదావరి నది ఉగ్రరూపం దాల్చి, తెలంగాణ, మహారాష్ట్ర రాష్ట్ర సరిహద్దు బ్రిడ్జిపై నుంచి గోదావరి నది పొంగిపొర్ల పొర్లుతుంది. దింతో మంజీరా పరిహక ప్రాంత ప్రజలు , గోదావరి పర్యాక ప్రజలు అప్రమత్తంగా ఉండాలంటూ ఇరిగేషన్ శాఖ అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. ఈ రాత్రికి ఇంకా సింగూర్ ప్రాజెక్ట్ నుంచి భారీ వరద నీరు దిగువకు విడుదల చేయడం జరుగుతుందని ఇరిగేషన్ అధికారులు వెల్లడిస్తున్నారు. దీనివల్ల నిజాంసాగర్ ప్రాజెక్టుకు భారీ వరద నీరు చేరే అవకాశాలు ఉండడంతో, ఇరిగేషన్ అధికారులు అప్రమత్తమై గేట్లను ఎత్తివేసి మంజీరా నదిలోకి నీటిని విడుదల చేస్తున్నారు. ఈ మంజీరా నది నిజామాబాద్ జిల్లా రెంజల్ మండలం కందకుర్తి వద్ద గోదావరి నదిలోకి చేరుతుంది. దీనివల్ల గోదావరి మరింత ఉగ్రరూపం దాల్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇప్పటికే ఈ పర్యాయక ప్రాంతంలోని వరి, సోయా, మొక్కజొన్న పంటలు చేతికి రాకుండా పోయాయి. మళ్లీ గోదావరి ఉగ్రరూపం దాల్చడంతో భారీగా నష్టం జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఒకవైపు పంటలు ముంచేస్తూ, మరొకవైపు నిర్మల్ జిల్లా బాసర లో నెలకొన్న చదువుల తల్లి సరస్వతి ఆలయాన్ని చుట్టుముట్టే ప్రమాదం పొంచి ఉంది. ఇప్పటికే రెండుసార్లు గోదావరి నది ఉగ్రరూపం దాచి సరస్వతి ఆలయం వద్ద పరిసరాల వరకు వరద నీరు రావడంతో, దుకాణాల సముదాయాలు మునిగిపోయాయి, వసతి గృహాలు నీటిలో తో నిండిపోయాయి, లాడ్జిలలో చిక్కుకున్న భక్తులను ట్రాక్టర్ల ద్వారా వారిని క్షేమంగా బయటకు తీశారు. మళ్లీ మూడోసారి గోదావరి నది ఉగ్రరూపం దాల్చే ప్రమాదం చోటుచేసుకుంది. దీనివల్ల సర్వస్థితి ఆలయం పరిసరాలను గోదావరి చుట్టుముట్టే అవకాశాలు కనిపించడంతో, నిర్మల్ జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ అప్రమత్తమయ్యారు. వాణిజ్య సముదాయాలు మూసివేశారు. లాడ్జిలను ఖాళీ చేయించారు. శనివారం మరింత గోదావరి నది



ఉగ్రరూపం రూపం దాల్చే ప్రమాదముంది. మంజీరా, గోదావరి నది ముంపుకు గురై గ్రామాల ప్రజలను అప్రమత్తం చేశారు. సింగూర్ ప్రాజెక్టు వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. ఈనెల 30వ తేదీ వరకు తెలంగాణ రాష్ట్రంలో పలు జిల్లాలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణం శాఖ వెల్లడించడంతో, చేతికి వచ్చిన పంటలు, నీటిలో మునిగిపోయి కుళ్ళిపోతున్నాయి. దీంతోపాటు లోతట్టు ప్రాంతాలు జలమయ్యాయి.

# ఇసుక ర్యాంపు యాజమాన్యులు ప్రభుత్వ నిబంధనలు పాటించాలి

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**




కొవ్వూరు ఇసుక ర్యాంప్ స్టాక్ పాయింట్ యాజమానులు ప్రభుత్వ నిబంధన పాటించాలి అని కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత అన్నారు. శుక్రవారం ఆర్డీవో కార్యాలయం నందు కొవ్వూరు డివిజన్ స్థాయి ఇసుక ర్యాంపుల స్టాక్ పాయింట్ యజమాన్యాలతో సమావేశం జరిగింది ఈ కార్యక్రమానికి జిల్లా మైనింగ్ అధికారి పణి భూషణ్ హాజరయ్యారు. ఆర్డిఓ రాణి సుస్మిత మాట్లాడుతూ ప్రతి లారీ లోడింగ్ అయిన తర్వాత పరదా కట్టాలని స్టాక్ పాయింట్లో ప్రతిరోజు ఎంత స్టాక్ ఉంది రేట్ ఎంత అని బోర్డు పెట్టాలని ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా చూడాలని అన్నారు గోదావరి నదిలో భారీ పడవల ద్వారా డ్రగ్గింకి చేయడానికి పర్మిషన్ లేదని బోట్స్ మెన్స్ సొసైటీల గోదావరి ఉధృతి తగ్గిన వెంటనే మొదలవుతుందని పడవ కార్మికులకు హామీ ఇచ్చారు. ఇసుక రాంపులు నిర్వహణ కొరకు ప్రత్యేకించి సూచనలు అధికారులకు తెలియజేశారు అందులో ప్రధానంగా ఇసుక లోడింగ్ కు వచ్చు వాహనాలకు టోకెన్లు ఇచ్చి లారీలను యార్డులలో ఉంచి రెండు మూడు వాహనాలు మాత్రమే లోడింగ్ కు పంపాలని నిబంధనలు పాటించని వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ర్యాంపు నిర్వాహకులు స్టాక్ పాయింట్ల నిర్వహకులు రహదారి పైపడిన ఇసుకను తొలగించే బాధ్యత తీసుకోవాలని ఐ వి ఆర్ ఎస్ కు ఉపయోగపడే విధంగా గుట్ట యజమానులు మరియు ర్యాంపు యజమానులు ఫీడ్ బ్యాక్ ఏ విధమైన తప్పులు లేకుండా ఇవ్వాలని కోరారు. స్టాక్ పాయింట్లలో సీసీ కెమెరాలు పనితీరును సరిచూసుకొని సక్రమంగా పనిచేసే విధంగా చూడాలని కోరారు. ఇసుక లోడింగ్ ఉదయం 7:30 నుంచి సాయంత్రం ఏడున్నర వరకు జరుగుతుందని స్కూల్ విద్యార్థులకు ఏ విధమైన ఆటంకం కలగకుండా వారి వీళ్ళు సమయంలో ఇసుక ర్యాంపులు నిలుపుదల చేసి నిలుపుదల సమయాన్ని పొడిగించే విధానం అనుమతిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు డివిజన్ రెవెన్యూ పోలీస్ మైనింగ్ ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు.

## బహుజన్ సమాజ్ పార్టీ మంత్రాలయం నియోజకవర్గ నూతన ఇన్చార్జిగా రామతీర్థం లక్ష్మన్న నియామకం

**మంత్రాలయం సెప్టెంబర్ 26 నీలగిరి వార్త**

కాన్సిరాం వర్ధంతి సభ కరపత్రాలు విడుదల ముఖ్య అతిథులు: రాష్ట్ర కార్యదర్శి మంచాల లక్ష్మీనారాయణ, కర్నూలు జిల్లా ఇంచార్జ్ బొగ్గుల వనుమన్న, కర్నూలు జిల్లా అధ్యక్షులు గుదిపి సామేలు జిల్లా ప్రధాన కార్యదర్శి మలిగే రామలింగయ్య బహుజన్ సమాజ్ పార్టీ మంత్రాలయం నియోజకవర్గం కార్యకర్తల సమక్షంలో మరియు ముఖ్య అతిథులుగా పాల్గొన్నరు ఈ కార్యక్రమంలో మంత్రాలయం మండలం ఊఈ కార్యక్రమంలో మంత్రాలయం మండలం బుదురు గ్రామానికి చెందిన రామతీర్థం లక్ష్మన్న మీనుగా రంగయ్యలు బీఎస్పీ పార్టీలో చేరారు వీరిని జిల్లా ఇన్చార్జి బొగ్గుల వనుమన్నా కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు జిల్లా నాయకుల ఆధ్వర్యంలో మంత్రాలయం నియోజకవర్గం ఇన్చార్జిగా రామతీర్థం లక్ష్మణన్నాను జిల్లా అధ్యక్షులు గుదిపి సామేలు నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు అదేవిధంగా పార్టీ సిద్ధాంతం మహనీయుల ఆశయ సాధన కోసం మీనుగా రంగయ్య గారు పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో అక్టోబర్ నెలలో 9వ తేదీ న మహనీయులు బహుజన సమాజ్ పార్టీ వ్యవస్థాపకులైన మాన్యవర్ గారి వర్ధంతి సభ కార్యక్రమం కు సంబంధించినటువంటి కరపత్రాలను విడుదల చేస్తూ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని రాష్ట్ర కార్యదర్శి మంచాల లక్ష్మీనారాయణ తెలియజేయడం జరిగినది. జిల్లా ఇంచార్జ్ బొగ్గుల వనమన్న మాట్లాడుతూ జిల్లాలో బహుజన్ సమాజ్ పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని తెలియజేశారు. జిల్లా అధ్యక్షులైన గుదిపి సామేలు గారు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ లైన బహుజనులు పైన దాడుల నుండి విముక్తి కావాలంటే బహుజన సమాజ్ పార్టీతోనే సాధ్యమవుతుందని తెలియజేయడం జరిగినది. అదేవిధంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామస్థాయి, నుండి మండల స్థాయి, నియోజకవర్గస్థాయి ఎంపీటీసీ, జడ్పిటిసి, సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేసి బహుజన్ సమాజ్ పార్టీని బలోపేతం చేయాలని కార్యకర్తలను ఉద్దేశించి జిల్లా నాయకులు మాట్లాడడం జరిగింది. మంత్రాలయం నియోజకవర్గం ఇన్చార్జిగా ఎంపిక కాబడిన రామతీర్థం లక్ష్మన్న మాట్లాడుతూ రాష్ట్ర జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలుపుకుంటూ గ్రామస్థాయి బూత్ లెవెన్ వరకు నుండి బహుజన్ సమాజ్ పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మలిగె రామలింగయ్య, స్వామి దాసు.డేవిడ్ సుదర్శనం రాజు అజయ్ విక్రమ్ ఏసేపు సంసోన్ బజారి ఆరోను తదితర నాయకులు పాల్గొన్నారు.



## ఎలమంచిలిలో సామూహిక కుంకుమ పూజలు

**ఎలమంచిలి/ చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**

ఎలమంచిలి వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో ఆర్యవైశ్య సంఘం వాసవి క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దసరా నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా ఐదో రోజు శుక్రవారం వాసవి మాత బాలా త్రిపుర సుందరి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు అమ్మవారికి ఎప్పుడు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహిళలుచే సామూహిక కుంకుమ పూజలు జరిగాయి. ఈ సందర్భంగా హాజరైన భక్తులందరికీఅన్న ప్రసాదాన్ని అందజేశారు.





## ఆదినీక యుగంలో తప్పని డోలిమోతలు

### వైద్యం కావాలంటే ప్రయాస తప్పదు
### స్పందించని అధికారులు
### చోద్యం చూస్తున్న ప్రజా ప్రతినిధులు
### ఎప్పటికీ మారానో గిరిజనుల బ్రతుకులు

**ముంచంగి పుట్టు నీలగిరి వార్త ప్రతినిధి**

అమెరికాలో ఉన్న వారితో ఐదు సెకండ్లలో మాట్లాడుతున్న నేటి ఆధునిక యుగంలో ఆదివాసీలు అష్ట కష్టాలు పడుతున్నారు. స్వాతంత్రం వచ్చి ఇన్నేళ్లు కావస్తున్నా మారుమూల గ్రామాల్లో గిరిజన బతుకులకు స్వాతంత్రం రాలేదనడానికి నిదర్శనాలు ఎన్నో. అత్యవసర పరిస్థితుల్లో ఆసుపత్రికి వెళ్లాలంటే అష్ట కష్టాలు పడి నలుగురి సహకారంతో కిలోమీటర్ల కొలది డోలిపై వెళ్లి వైద్య సేవలు పొందాల్సిన దుస్థితి నెలకొందంటే పాలకులు అధికారులు ఏ విధంగా ఆదివాసీల అభివృద్ధికి కృషి చేస్తున్నారో ఇట్టే అర్థమవుతుంది. అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం మాకవరం పంచాయతీ మొక్కపుట్టు గ్రామంలో రహదారి బాగు లేని కారణంగా 108 వెళ్లకపోవటంతో తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న మండి మంగరాజు అనే వ్యక్తిని మంచము పై మోసుకు వచ్చి, సమీప లబడపుట్టు గ్రామంలో 108 అంబులెన్స్ ఎక్కించి ముంచంగిపుట్టు ఆసుపత్రికి శుక్రవారం తరలించి వైద్య సేవలు అందించినట్లు మొక్కపుట్టు పీసా కార్యదర్శి వంతాల లక్ష్మణ్ తెలిపారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ. రహదారి బాగోలేని కారణంగా గ్రామంలో 108 అంబులెన్స్ రాలేని పరిస్థితులు ఏర్పడ్డాయని, గ్రామస్తులు అనారోగ్యం పాలైతే ఆసుపత్రికి తరలించడానికి లబడపుట్టు వరకు డోలిమోతలే దిక్కుగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాకాలం నేపథ్యంలో తమ గ్రామ సమీపంలో గల కల్వర్టు వరదలో దెబ్బతిందని, దాని మరమ్మత్తు పనులు నేపథ్యంలో రహదారి మొత్తం బురదమయంగా మారీ రాకపోకలకు గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న మన్నారు. గ్రామంలో వెంటనే తారు రోడ్డు నిర్మించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అడికటియ రాజేంద్ర, పితంబరం, శ్యామలరావు, జగన్, పులమ, పద్మ గ్రామస్తులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ వైద్య కళాశాలల పిపిపి లీజు నిర్ణయాన్ని తక్షణమే రద్దుచేయాలి.

### ప్రభుత్వం ఆధ్వర్యంలోనే కళాశాలలను నడపాలి ఎన్.వై.ఎస్., జన సాహితి

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**

ప్రభుత్వ జీవో 107,108 లను రద్దు చేసి, 100% ఎంబీబీఎస్ సీట్లను ప్రభుత్వ కోటాలోనే భర్తీ చేయాలని, పి పి పి లీజు విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని ఎన్ వై ఎస్ విద్యార్థి సంఘం జన సాహితి డిమాండ్ చేస్తున్నాయి. చోడవరం అంబేద్కర్ భవన్ లో శుక్రవారం విద్యార్థి సంఘాలు జన సాహితి ప్రజా సంఘాలు సమావేశమయ్యారు.ఈ కార్యక్రమంలో జన సాహితి సభ్యులు రవి శంకర్ అధ్యక్షత వహించగా ఓ పి డి ఆర్ హక్కుల సంఘం రాష్ట్ర నాయకులు కశిరెడ్డి గౌరీ శంకర్ మాట్లాడుతూ "ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ 4, 2025న చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో 17 కొత్త వైద్య కళాశాలలలో పదింటిని పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్యం (పిపిపి) పద్ధతిలో నిర్వహించాలని నిర్ణయించడం ఆందోళనకరమన్నారు. ఆదోని, మదనపల్లె, మార్కాపురం, పులివెందుల, పెనుకొండ, పాలకొల్లు, అమలాపురం, నర్సీపట్నం, బాపట్ల, పార్వతీపురం కళాశాలలను 33 సంవత్సరాల లీజుకు ప్రైవేటు సంస్థలకు ఇవ్వడం ద్వారా 1500 ఎంబీబీఎస్ సీట్లు ప్రభావితమవుతాయిని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ రిజర్వేషన్ కోటాను 50% తగ్గించి, 50% సీట్లను మార్కెట్ రేట్లతో విక్రయించడం వల్ల ఫీజులు అమాంతం పెరుగుతాయన్నారు. జగన్ ప్రభుత్వం నాబార్డ్ నిధులతో 8500 కోట్లతో 17 కళాశాలల నిర్మాణానికి చొరవ తీసుకున్నప్పటికీ, 2023లో విజయనగరం, రాజమండ్రి, ఏలూరు, మచిలీపట్నం, నంద్యాలలో 5 కళాశాలలు మాత్రమే ప్రారంభమయ్యాయిని, కూటమి ప్రభుత్వం 2024లో పులివెందులను తిరస్కరించి, 80% నిర్మాణం పూర్తైన 10 కళాశాలల్లో ఎంబిబిఎస్ సీట్లను రద్దు చేయమని ఎన్ఎంసికి లేఖ రాసిందని తెలియజేశారు. ఇది పేద విద్యార్థులకు తీవ్ర నష్టం కలిగిస్తోందని, గత వైసీపీ ప్రభుత్వం జీవో 107, 108 ద్వారా సెల్ఫ్-ఫైనాన్స్ కోటాను ప్రవేశపెట్టి, ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేసిందని, యువగళం పాదయాత్రలో నారా లోకేశ్ ఈ జీవోలను అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో రద్దు చేసి, 100% సీట్లను ప్రభుత్వ కోటాలో భర్తీ చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ హామీలు నిలబెట్టుకోలేదని అన్నారు. ఎన్ వై ఎస్ జిల్లా కన్వీనర్ ఎన్. భాస్కర్ మాట్లాడుతూ

"2027-28 నాటికి మదనపల్లె, ఆదోని, మార్కాపురం, పులివెందుల కళాశాలలను పిపిపిలో ప్రైవేటీకరణ చేయడం ద్వారా ఫీజులు ఏడాదికి 8 లక్షల వరకు, ఎంబిబిఎస్ కోర్సుకు అరకోటి రూపాయల వరకు ఖర్చువుతాయిని, అదే ప్రభుత్వ కళాశాలలైతే 5 లక్షలతో సరిపోతుందని తెలిపారు. ప్రభుత్వం పారదర్శకత లేకుండా, కన్సల్టెన్సీల ద్వారా కళాశాలలను కార్పొరేట్ సంస్థలకు అప్పగించే కుట్రలు పన్నుతోందన్నారు. చిత్తూరులో అపోలో సంస్థ ప్రభుత్వ ఆసుపత్రిని వినియోగిస్తూ కొత్త ఆసుపత్రి నిర్మించకపోవడం, ప్రైవేటు ఆసుపత్రుల్లో అధిక ఫీజులతో అరకొర వైద్యం అందడం సామాన్యులకు నష్టం కలిగిస్తోందని, ఈ పిపిపి మోడల్ విస్తరిస్తే అన్ని ప్రభుత్వ కళాశాలలను ప్రైవేటీకరణ చేసే ప్రమాదం ఉందని తెలియజేశారు. వరల్డ్ బ్యాంక్ ఆదేశాల ప్రకారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ రకమైన వైద్య కళాశాలల ప్రైవేటీకరణ జరుగుతుందని,ఈ విధానాలకు వ్యతిరేకంగా విద్యార్థులు, యువకులు, మేధావులు అన్ని రకాల ప్రజలు పోరాడాలని అన్నారు. వైద్య కళాశాలల పట్ల ప్రభుత్వ నిర్ణయాలను ఖండిస్తూ 10 కళాశాలల పిపిపి నిర్ణయాన్ని ఉపసంహరించు కోవాలని, ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రైవేటు కంపెనీలకు అప్పగించే నిర్ణయాన్ని రద్దు చేయాలని, జీవో 107, 108ను రద్దు చేసి 100% సీట్లను ప్రభుత్వ కోటాలో భర్తీ చేయాలని, 17 కళాశాలలను ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించాలని డిమాండ్ చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో స్త్రీ విముక్తి సంఘటన జిల్లా కన్వీనర్ ఓవివిఎస్ కుమారి, జనసాహితి సభ్యులు నూకచారి, ఎన్.వై .ఎస్ ప్రసాద్, రాజు పాల్గొన్నారు.




## విమర్శలు మాని మెడికల్ కాలేజ్ నిర్మాణం పై దృష్టి పెట్టండి

### కూటమి నాయకులు చేస్తున్న దుష్ప్రచారాన్ని ఖండించిన సయ్యద్ గౌస్ మోహిద్దీన్....

### వైసీపీ మైనారిటీ రాష్ట్ర అధికార ప్రతినిధి...

**మార్కాపురం సెప్టెంబర్ 26 నీలగిరి వార్త ప్రతినిధి:**

మార్కాపురం వైసిపి ప్రభుత్వ హయాంలో పేదలకు ఉచిత వైద్యం అందించాలనే దృఢ సంకల్పంతో ప్రభుత్వ మెడికల్ కళాశాలల నిర్మాణానికి మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చొరవ చూపి మార్కాపురం నియోజకవర్గం రాయవరం గ్రామం నందు 80 శాతం పైగా నిర్మించిన మెడికల్ కళాశాలను స్థానిక కూటమి నాయకులు సందర్శించి,వైసీపీ ప్రభుత్వం లో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఈ ప్రాంత ప్రజలను తీవ్రంగా మోసగించారని,మెడికల్ కాలేజీ నిర్మాణం తుది దశలలోనే ఉందని కూటమి నాయకులు చేసిన వ్యాఖ్యలను వైసిపి మైనార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ గౌస్ మోహిద్దీన్ శుక్రవారం న ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు..ఈ సందర్భంగా సయ్యద్ గౌస్ మోహిద్దీన్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పిపిపి విధానంతో మెడికల్ కళాశాలల ను ప్రైవేటీకరణ చేస్తే కార్పొరేట్ యాజమాన్యాలు పేదల రక్తాన్ని జలగల్లా పీక్కు తింటారని అన్నారు..కూటమి నాయకులు కమిషన్ల కోసం మెడికల్ కళాశాల ప్రైవేటు వ్యక్తులకు దారాదత్తం చేసి, పేదలకు ఉచిత వైద్యం అందనివ్వకుండా వైద్యమో! రామచంద్ర అనే విధంగా కూటమి నాయకులు చేస్తున్నారని తెలిపారు..ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు కావస్తున్న ఒక్క శాతం పనులు కూడా చేపట్టలేదని ఎద్దేవా చేశారు.. ప్రభుత్వానికి పేద ప్రజలపై చిత్తశుద్ధి ఉంటే ప్రభుత్వమే మెడికల్ కళాశాల నిర్మాణం చేయాలని ఆయన సూచించారు..కూటమి నాయకులు రాజకీయ విమర్శలు మాని మెడికల్ కళాశాల పూర్తి చేయడంపై దృష్టి పెడితే పేద ప్రజలకు మేలు చేసిన వారు అవుతారని ఆయన తెలిపారు..అభివృద్ధి సంక్షేమం పై కాకుండా ప్రతిపక్షాలను విమర్శించేదే! పనిగా పెట్టుకున్నారని తెలిపారు..ఈ విధానాలను కూటమి ప్రభుత్వం వెనక్కి తీసుకోకపోతే ప్రజల ఆగ్రహానికి గురై ప్రజాక్షేత్రంలో ఘోరంగా విఫలమవుతారని ఆయన తెలిపారు..వైసిపి పార్టీ ఇక అధికారంలోకి రాదని కూటమి నేతలు పగటి కలలు కని ప్రచారం చేస్తున్నారని ఆయన విమర్శించారు..ఏపీలో వైసిపి ఐదేళ్లు పాలిస్తే రెండేళ్లకు పైగా కరోణా ఎఫెక్ట్ కొనసాగిందని,అయినా దేశంలో ఎక్కడా లేని సంక్షేమ పథకాలను వైయస్ జగన్మోహన్ రెడ్డి అమలు చేశారని సయ్యద్ గౌస్ మొహిద్దీన్ గుర్తు చేశారు.



## బిల్లులు, వేతనాలు తక్షణమే చెల్లించాలి

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**

ప్రభుత్వ పాఠశాలల్లో అమలు జరుపుతున్న మధ్యాహ్న భోజనం మహిళా కార్మికులకు శానిటేషన్ కార్మికులకు బకాయి బిల్లులు వేతనాలు తక్షణమే చెల్లించాల్సిందిగా డిమాండ్ చేస్తూ స్థానిక మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం వద్ద మహిళా కార్మికులు శుక్రవారం ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు గూనూరు వరలక్ష్మీ మాట్లాడుతూ గత 3 నెలల నుండి బిల్లులు వేతనాలు రిలీజ్ కాలేదని, అలాగే కాలేజీ కి వండి పెడుతున్న కార్మికులకు 2025 జనవరి నుండి 9 నెలల బిల్లులు విడుదల చేయలేదని అన్నారు. ఇలా ఐతే ఈ పథకాన్ని ఎలా నిర్వహించాలని ఆమె ప్రశ్నించారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా బడ్జెట్ కేటాయించకపోగా, ఇచ్చే అరకొర వేతనాలు గానీ, బిల్లులు గాని రెండు, మూడు నెలలు ఇవ్వకపోతే పథకాన్ని ఎలా కొనసాగించాలి అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత శానిటేషన్, నైట్ వాచ్ మెన్ లకు, ఎండిఎం మహిళ కార్మికులకు మూడు నెలల వరకు బిల్లులు రావడం లేదనన్నారు. ఎండిఎం మహిళా కార్మికులు ప్రభుత్వ బిల్లులు సకాలంలో అందగా అప్పుల ఊబిలో కూరుకు పోతున్నారని, కిరాణా దుకాణాలకు అప్పులు ఎక్కువ అవడంతో బాకీలు తీర్చమని, వచ్చేది దసరా పండగ అని ఒత్తిడి తేవడంతో మానసిక ఆవేదనకు గురవుతున్నారని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి బిల్లులు, వేతనాలు వెంటనే విడుదల చేయాలని. కార్మికులపై రాజకీయ వేధింపులు ఆపాలని ప్రతి స్కూల్ కి ప్రభుత్వమే గ్యాస్ సరఫరా చేయాలని, ప్రమాదాల్లో గాయపడుతున్న కార్మికులకు ప్రథమ చికిత్స అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బి.రాము, కె.లక్ష్మి, ఎర్రయ్యమ్మ, లక్ష్మీ , అప్పలనరస, సత్యవతి, రామలక్ష్మి, శానిటేషన్ కార్మికులు మనీ, రత్నం, లోవ. అచ్చియ్యమ్మ, అప్పలనరస, పాల్గొన్నారు.




## గ్రామాలు బాగున్నాయి ఆ రెండు సమస్యలు పరిష్కరించండి అసెంబ్లీలో ఎమ్మెల్యే వేడుకోలు

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**



చోడవరం నియోజవర్గంలో గత కొంతకాలంగా ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధానమైన రెండు సమస్యలు పరిష్కారానికి ప్రభుత్వం తక్షన చర్యలు చేపట్టాలని స్థానిక ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ ఎస్ రాజు కోరారు. శుక్రవారం జరిగిన అసెంబ్లీ సమావేశంలో ఆయన చోడవరం నియోజకవర్గం మాట్లాడుతూ తమ నియోజకవర్గంలో గ్రామాలు బాగానే ఉన్నాయని కానీ ప్రధానంగా బి ఎన్ రోడ్డు పరిస్థితి అస్తవ్యస్తంగా ఉందని రాకపోకలు సాగించేందుకు ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని సభ దృష్టికి తీసుకెళ్లారు ఈ నేపథ్యంలో సబ్బవరం నుంచి నర్సీపట్నం వరకు రహదారి నిర్మాణానికి వెంటనే చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. మరి ముఖ్యంగా నియోజకవర్గంలో చోడవరం వడ్డాది మధ్యలో గల విజయరామరాజుపేట వద్ద తాచెరు నదిపై బ్రిడ్జి కూలిపోయిందని తదుపరి నిర్మించిన కాజ్వే కూడా ఇటీవల వర్షాలకు కూలిపోవడంతో ఉమ్మడి జిల్లాలో రాకపోకల సమస్య ఏర్పడింది అన్నారు. నేపథ్యంలో ఈ నేపథ్యంలో ఇటీవల ఆ కాజీపేట ఒక బాలుడు, ఒక రైతు మృతి చెందారని ఆయన సభ దృష్టికి తీసుకెళ్లారు. ప్రజలు ఈ రెండు సమస్యలపై తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని కాబట్టి ప్రభుత్వం తక్షణం రహదారి బ్రిడ్జి సమస్యలు పరిష్కరించాలన్నారు. అలాగే మాడుగుల చోడవరం నియోజవర్గ రైతులకు ప్రధానమైన గోవాడ షుగర్ ఫ్యాక్టరీ సమస్య నెలకొందని, ఫ్యాక్టరీ నష్టాల్లో పడి రైతులకు కార్మికులకు బకాయిలు చెల్లించాల్సి ఉందని కాబట్టి ఆ విషయంలో కూడా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. అలాగే ఫ్యాక్టరీలో ఇతన్నాల్ కర్మాగారం ఏర్పాటు చేయాలని కోరారు ఈ ప్రాంతంలో అందరూ చిన్న సన్న కారు రైతుల ఉన్నారని అందరూ వ్యవసాయంపై ఆధారపడి ఉన్నారని కాబట్టి ఫ్యాక్టరీ విషయంలో కూడా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

## మాజీ సీఎం వైయస్ జగన్ పై ఎమ్మెల్యే బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలు అత్యంత దుర్మార్గం

### - ఏపీఐఐసీ మాజీ చైర్మన్ నెల్లూరు వైఎస్ఆర్ సీపీ పార్లమెంట్ పరిశీలకులు మాజీ ఎమ్మెల్యే జంకె

**మార్కాపురం సెప్టెంబరు 26 నీలగిరి వార్త ప్రతినిధి:**



అసెంబ్లీ వేదికగా లిమాజీ సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి పై ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలు అత్యంత దుర్మార్గమని ఏపీఐఐసీ మాజీ చైర్మన్ నెల్లూరు పార్లమెంట్ వైఎస్ఆర్ సీపీ పరిశీలకులు మాజీ ఎమ్మెల్యే జంకె ఆగ్రహం వ్యక్తం చేశారు. సభలో లేని మాజీ సీఎం వైయస్ జగన్ గారిని ఉద్దేశించి అమర్యాదకరంగా మాట్లాడటం సిగ్గుచేటని ఆ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు శుక్రవారం ఓకే ప్రకటన లో ఆయన తెలిపారు. వైయస్ జగన్ గురించి మాట్లాడే నైతిక హక్కు బాలకృష్ణకి లేదన్నారు. చిరంజీవి లేదా చంద్రబాబుతో విభేదాలు ఉంటే వాళ్ళతోనే బాలకృష్ణ తేల్చుకోవాలి అంతే తప్ప వైయస్ జగన్ గురించి నోటికొచ్చినట్లు మాట్లాడటం సరికాదని మండిపడ్డారు.అసెంబ్లీలో సభ్యసమాజం తల దించుకునేలా ఎమ్మెల్యే బాలకృష్ణ మాట్లాడారని, సభా మర్యాదలు పాటించకుండా ప్రజలకు ఏమి సందేశం ఇవ్వాలనుకుంటున్నారని ప్రశ్నించారు.సభలో హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ తీరు చూశాక ఆయనకు బ్రీత్ ఎనలైజర్ పరీక్షలు చేయాలేమో అనిపించేలా దిగజారి మాట్లాడటం సరికాదన్నారు. సొంత ఇంటిలో కాల్పులు జరిపి మెంటల్ సర్టిఫికెట్ తెచ్చుకున్న సంగతి తెలుగు రాష్ట్ర ప్రజలందరికీ తెలుసని, కావున మాజీ సీఎం జగన్ గురించి మాట్లాడేటప్పుడు నోరు అదుపులో ఉండాలని సూచించారు భవిష్యత్తులో ఇలాంటి వ్యాఖ్యలు పునరావృత్తం అయితే తీవ్ర పరిణామాలు మీరు ఎదుర్కోవాల్సి వస్తుందని ఈ సందర్భంగా ఏపీఐఐసీ మాజీ చైర్మన్ నెల్లూరు పార్లమెంట్ పరిశీలకులు మార్కాపురం మాజీ శాసనసభ్యులు జంకె వెంకటరెడ్డి తీవ్రంగా ఖండించారు.

# ప్రకృతికే అందం మన బతుకమ్మ పండగ సంబరాలు

## - వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

తెలంగాణా సంస్కృతి మరియు సాంప్రదాయాలు ప్రతిబింబించేలా బతుకమ్మ వేడుకలు నిర్వహించడం జరుగుతుందని , ప్రకృతికే అందం మన బతుకమ్మ సంబరమని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో జిల్లా డి ఆర్ డి ఎ ,మెప్మా,ఉద్యానవన , శిశు సంక్షేమ,శాఖ ల వారి అధ్వర్యంలో ఏర్పాటు చేసిన బతుకమ్మలతో బతుకమ్మ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ గౌరీమాత పూజ నిర్వహించి బతుకమ్మ పండుగ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా డి ఆర్ డి ఎ , డి డబ్ల్యు ఓ అధికారుల అధ్వర్యంలో ఏర్పాటు చేసిన బతుకమ్మ కార్యక్రమం లో పాల్గొని , మహిళా ఉద్యోగులు స్వయంగా బతుకమ్మలను పేర్చి ఆయా శాఖల నుండి ఉద్యోగుల అందరితో కలిసి తీసుకొచ్చిన బతుకమ్మలతో పాటలు పాడుతూ సందడి చేసి కలెక్టరేట్ కు ప్రత్యేక శోభను తీసుకువచ్చారు. జిల్లా కలెక్టర్ బతుకమ్మల వద్దకు వెళ్లి మహిళలతో బతుకమ్మ ఆట ఆడి బతుకమ్మ ఉత్సవానికి మరింత ఊపును తీసుకువచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రకృతికే అందం మన బతుకమ్మ సంబరమని ఇలాంటి బతుకమ్మ పండుగను కలెక్టర్ కార్యాలయంలో ఇంత ఆనందంగా జరుపుకోవడం సంతోషమన్నారు. ఈ కార్యక్రమంలో మహిళ ఉద్యోగులు ఆనందంగా ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొని కలెక్టరేట్ కు కొత్త శోభను తీసుకువచ్చారని అన్నారు. అదేవిధంగా జిల్లా ప్రజలందరికీ బతుకమ్మ మరియు దసరా



పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లింగ్యా నాయక్, అదనపు కలెక్టర్ (స్తానిక సమస్తలు) సుదీర్ ,అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్ చౌదరి, డి ఆర్ ఓ మంగీ లాల్ , అడిషనల్ డిఆర్డిఏ నరసింహులు, శిశుసంక్షేమ అధికారి కృష్ణవేణి , డి పి ఆర్ ఓ చెన్నమ్మ,డి పి ఓ జయసుధ, డ్వాక్ర గ్రూప్ మహిళలు , ఇతర శాఖల జిల్లా అధికారులు, అన్నిశాఖల మహిళా అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో గ్రామ ప్రజలు ఎవరు బయటకు వెళ్లకుండా జాగ్రత్తగా ఉండాలి

### నవాబు పేట్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సామ వెంకట్ రెడ్డి

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**



గత నిన్న నుండి కురుస్తున్న వర్షాలకు ప్రజలు ఎవరు కూడా బయటికి వెళ్లకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు అదే విధంగా మరో మూడు రోజులపాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు ఉండడంతో గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎవరు కూడా బయటకు వెళ్లకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఏదైనా అవసరం అయితేనే బయటికి వెళ్లాలని పేర్కొన్నారు ప్రజలు ఎవరైనా బయటికి వెళ్లాలని ఆలోచన ఉంటే అన్ని విధాలుగా జాగ్రత్తలతో వెళ్లాలని తెలిపారు. అదేవిధంగా గత నిన్నరాత్రి నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు ఎవరు కూడా పొలాల వైపు వెళ్లకుండా తగు జాగ్రత్తగా ఉండాలని అన్నారు పొలాల దగ్గర కరెంటు తీగలను బోరు మోటర్లను ముట్టుకోకూడదని బావుల కాడికి నిండుగా నిండిన కాలువల దగ్గరికి రైతులు ఎవరైనా వెళ్లకుండా తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామంలో చిన్న పిల్లలు ఎవరైనా బయటకు వెళితే వారి వెంట పెద్దవాళ్లు వెళ్లాలని తెలిపారు. ఇనుప స్తంభాల దగ్గరికి పాడుబడిన ఇండ్లలో ఉండకుండా తగు జాగ్రత్తలు తీసుకొని ఉండాలని అన్నారు. గ్రామాలలో పారుతున్న నీళ్లలో దగ్గరికి ఎవరు వెళ్లకుండా ఉండాలని అన్నారు. ఏదైనా అవసరం ఉంటే దగ్గర్లో ఉన్న అధికారులకు ఫిర్యాదు చేయాలని పేర్కొన్నారు.

## మంత్రి సీతక్క తో సమావేశంలో పాల్గొన్న జ్యోతి భీమ్ భరత్

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**



గాంధీ భవన్ లో తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత రావు తో అధ్యక్షతన రాష్ట్ర అన్ని జిల్లాల మహిళా అధ్యక్షులు అందరికీ తేదీ 29 సెప్టెంబర్ అనగా సోమ వారం రోజున మహేశ్వరం నియోజక వర్గం లోని సరూర్ నగర్ లో జరుగబోయే బతుకమ్మ పండుగను అత్యంత వైభవంగా నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర పంచాయత్ రాజ్ గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీలు శిశు సంక్షేమ మంత్రి సీతక్క లి పిలుపునిచ్చారు. అనంతరం మంత్రి తో పాటు రంగా రెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జ్యోతి భీమ్ భరత్ మర్యాద పూర్వకంగా శాలువ తో ఘనంగా సత్కరించారు ....




## ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

**నీలగిరి వార్త/ పరిగి:**

పరిగి పట్టణంలోని బిజెపి ఆధ్వర్యంలో వీరనారి చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకుని ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా. ఓబిసి జాతీయ కార్యదర్శి వెన్నె ఈశ్వరప్ప. బిజెపి జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ. తెలంగాణ రైతన్న సాయుధ ఉద్యమంలో చాకలి ఐలమ్మ ప్రధాన పాత్ర పోషించారని తెలంగాణ పౌరుషాన్ని పోరాటాన్ని త్యాగాన్ని భావితరాలకు అందించి ఉద్యమ స్ఫూర్తిని కలిగించిన గొప్ప పోరాటాల యోధురాలు చాకలి ఐలమ్మ అని వారి సేవలు మనకు ఫూర్తి దయకమని అన్నారు .ఈ కార్యక్రమంలో. జిల్లా ప్రధాన కార్యదర్శి పెంటయ్య గుప్త. పట్టణ అధ్యక్షులు బాలకృష్ణారెడ్డి. జిల్లా మాజీ ఉపాధ్యక్షులు రాము యాదవ్. అసెంబ్లీ కన్వీన తుప్ప విజయకుమార్. పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## చాకలి ఐలమ్మ 130 జయంతి సో కార్యక్రమంలో పూలమాలలు వేసిన వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

చాకలి ఐలమ్మ 130 వ జయంతిని పురస్కరించుకొని వీరనారి చాకలి ఐలమ్మ గొప్ప పోరాట యోధురాలు, ఆమె ఆశయాలను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సమావేశము హాలు నందు వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వీరనారి చాకలి ఐలమ్మ 130 వ జయంతి ఉత్సవ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్తానిక సమస్తలు )సుదీర్ గార్లతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి చాకలి ఐలమ్మ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ ఉద్యమంలో వీరనారి చాకలి ఐలమ్మ ప్రధాన పాత్ర పోషించారని ,తెలంగాణ పౌరుషాన్ని, పోరాటాన్ని, త్యాగాన్ని భావి తరాలకు అందించి ఉద్యమ స్ఫూర్తిని కలిగించిన గొప్ప పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ ఆమె సేవలను కొనియాడారు. వీర నారీ చాకలి ఐలమ్మ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం అధికారికంగా జరపడం సంతోషాన్ని కలిగిస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్ చౌదరి , అదనపు కల్లెక్టర్ (ఏ సి ఎల్ బి) సుదీర్ , డి ఆర్ ఓ మంగీ లాల్ ,బి సి సంక్షేమ అధికారి మాధవ రెడ్డి, డి టి డి ఓ కమలాకర్ రెడ్డి , శిశు సంక్షేమ అధికారి కృష్ణవేణి, డిపిఆర్ఓ చెన్నమ్మ, జిల్లా అధికారులు , కల్లెక్టేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## వైభవంగా ఆర్.ఎస్ బ్రదర్స్ షోరూమ్ ప్రారంభం

**ఎల్బీనగర్ నీలగిరి వార్త (సెప్టెంబర్ 26):**

వనస్థలి పురం పనామగోదాం చౌరస్తా లో ఆర్ ఎస్ బ్రదర్స్ వారి 15వ, షోరూమ్ ప్రారంభోత్సవంలో ప్రముఖ సినిమా జంట అక్కినేని నాగ చైతన్య, శోభిత దూళిపాల సందడి చేశారు. వనస్థలి పురంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్ ఎస్ బ్రదర్స్ షోరూమ్ ను అక్కినేని నాగచైతన్య ,శోబిత దూళిపాల గురువారం ఘనంగా ప్రారంబించారు. అనంతరం సంస్థ చైర్మన్ పి.వేంకటేశ్వర్లు మాట్లాడుతూ వనస్థలి పురం పరిసర ప్రాంతాల ప్రజలకు అందుబాటులో ఉండే తమ 15వ,షోరూమ్ ను ప్రారంభించడం అనందంగా ఉందన్నారు. మా వద్ద అన్ని శభకార్యాలయాలకు ,పండుగలకు వేడుకలకు వేరైటిలు డిజైన్ లతో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమం లో మేనేజింగ్ డైరెక్టర్ ఎస్.రాజమౌళి, హూల్ టైం డైరెక్టర్ టి ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.




## ఏపీ డిప్యూటీ సీఎం సినిమా హీరో పవన్ కళ్యాణ్ అభిమాని నవీన్ పాదయాత్ర

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

వేములవాడ రాజన్న ఆలయం వద్ద రాజన్న కు మొక్కులు చెల్లించను పవన్ కళ్యాణ్ నటించిన ఓజి సినిమా విజయవంతం కావాలని హైదరాబాద్ బల్కంపేట ఎల్లమ్మ ఆలయం నుండి కొండగట్టు వరకు పాదయాత్ర చేస్తున్నానని వెల్లడి శుక్రవారం వేములవాడ లో రాత్రి బస చేసి శనివారం ఉదయం స్వామివారి దర్శించుకుని కొండగట్టు చేరుకుంటానని తెలిపిన నవీన్ గతంలోనూ ఎమ్మెల్యేగా గెలుపొందడంతో పాటు డిప్యూటీ సీఎం గా కావాలని బల్కంపేట ఎల్లమ్మ నుండి కొండగట్టు వరకు పాదయాత్ర చేశారని తెలిపారు.




## భారీ వర్షాల దృష్ట్యా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండండి : పురపాలక కమిషనర్ వెంకటయ్య

**నీలగిరి వార్త/ పరిగి:**

పరిగి లోగురువారం రాత్రి నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని పురపాలక కమిషనర్ వెంకటయ్య అన్నారు. నస్కల్ వికారాబాద్ రోడ్డు వాగు ఉద్రిక్తంగా ప్రవహించడంతో పురపాలక కమిషనర్ శుక్రవారం వాగు దగ్గర కు వెళ్లి పరిస్థితిని సమీక్షించి ప్రజలందరూ ఇటుగా వెళ్లేవారు రాకపోకలను రద్దు చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా శిథిలావస్థలో ఉన్నటువంటి ఇండ్లలో ఉండవద్దని ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని అలాగే ఎలక్ట్రికల్ పోల్స్, ఇండ్లలో ఉన్నటువంటి ఎలక్ట్రానిక్ వస్తువులను తాకకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అత్యవసరమైతే తప్ప ఇంటి నుంచి బయటికి వెళ్లకూడదన్నారు వాగులు వంకలు పొంగి పొతున్నాయని, వాహనాదారులు, పాదాచారులు తగు జాగ్రత్తలు వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో పురపాలక, పోలీస్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# దుర్గామాత ఆశీస్సులు అందరిపై ఉండాలి

- తాండూరు ఏఎంసి మాజీ చైర్మన్ వర్త్య విట్టల్ నాయక్.
- దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భక్తులకు అన్నదానం.
- శ్రీ దేవీ నవరాత్రి ఉత్సవ సమితికి రూ. 21 వేల విరాళం.

**తాండూరు, సెప్టెంబర్, 26:**

శ్రీ దుర్గా మాత ఆశీస్సులు అందరిపై ఉండాలని అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వినాయక గ్రూప్ అధినేత వర్త్య విట్టల్ నాయక్ అన్నారు. దేవీ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం పట్టణంలోని బసవన్న కట్ట దగ్గర ప్రతిష్టించిన శ్రీ దుర్గ మాత ను కూతురు వర్త్య ప్రశాంతి, అల్లుడు సురేష్ నాయక్ నాతో కలిసి దుర్గామాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శుక్రవారం భక్తులకు అన్న ప్రసాద వితరణ ఉత్సవ కమిటీ సభ్యులకు రూ. 21 వేలు విరాళం అందజేశారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 30 సంవత్సరాలు నుండి బసవన్న కట్ట దగ్గర దేవి నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవడం ఎంతో సంతోషకరమని అన్నారు. పట్టణ ప్రజలందరూ దేవీ నవరాత్రి ఉత్సవాలను ఎంతో భక్తిశ్రద్ధలతో నియమ నిష్ఠలతో జరుపుకోవాలని అన్నారు. బతుకమ్మ సంబరాలు మరియు విజయదశమి పండుగను హిందూ బంధువులందరూ సుఖ సంతోషాలు ఆనందాలతో జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ దేవి నవరాత్రి సమితి ప్రతినిధులు లింగదల్లి రవికుమార్, ప్రవీణ్ గౌడ్, శివాజీ, రమేష్ షిండే, నాగేష్, బిడే లోకేష్, శ్రీనాథ్ గౌడ్, రవి పటేల్, గణేష్, హాలో క్ నాథ్ షిండే, జగదీష్ , నారాయణ షిండే, అంజి వడ్డే, రుద్రపటేల్, ఎర్రం శ్రీధర్, పత్రి సోము తదితరులు పాల్గొన్నారు.



## ఆదర్శ పాఠశాలలో ప్రిసైడింగ్ అధికారుల శిక్షణ కార్యక్రమాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్

### - పొరపాట్లు చేస్తే చర్యలు తప్పవు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

ఎన్నికల ప్రక్రియలో పూర్తి బాధ్యతాయుతంగా ఉండాలని, పొరపాట్లు చేస్తే చర్యలు తప్పవని కలెక్టర్ ఆశిష్? సంగ్వాన్ అన్నారు.? ఎన్నికల ప్రిసైడింగ్ అధికారులకు సూచించారు. సదాశివనగర్ మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో జరుగుతున్న ప్రిసైడింగ్ అధికారుల శిక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం పరిశీలించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికలు సజావుగా జరగాలంటే పూర్తి అవగాహన ఉండాలని, శిక్షణ కార్యక్రమం సద్వినియోగం చేసుకొని సందేహాలు ఉంటే నివృత్తి చేసుకోవాలని సూచించారు. పొరపాట్లు జరగకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి మురళి, జిల్లా పరిషత్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి రమేష్ బాబు, డివిజనల్ పంచాయతీ అధికారి శ్రీనివాస్, ఎంపీడీవో సంతోష్ కుమార్, తహశీల్దార్ సత్యనారాయణ, మండల విద్యాధికారి యోసఫ్, మండల పంచాయతీ అధికారి సురేందర్, మాస్టర్ శిక్షకులు పాల్గొన్నారు.





# భవిష్యత్తు తరాలకు ఆదర్శం ఐలమ్మ పోరాట స్ఫూర్తి

### రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా ఐలమ్మ జయంతి వేడుకలు

**మునగాల ప్రతినిధి నీలగిరి వార్త: సెప్టెంబర్ 26**

మునగాల:భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం అలుపెరగని పోరాటాన్ని నిర్వహించి, వెట్టి ని తుంచి మట్టిని పంచి లక్షలాది ఎకరాల్లో నైజాం రజాకార్లకు వ్యతిరేకంగా, దొరల గడీల పాలనను నిరసిస్తూ, పటేల్ పట్వారి వ్యవస్థ అంతం కోసం భూ పోరాటాన్ని నడిపిన తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి భవిష్యత్ తరాలకు ఆదర్శనీయమని మునగాల రజక సంఘం అధ్యక్షులు తంగేళ్ల నాగేశ్వరరావు అన్నారు, శుక్రవారం మండల కేంద్రంలో తెలంగాణ రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ 130 వ జయంతి వేడుకలు రజక సంఘం నాయకులుసిహెచ్ సీతారాం అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు,ఈసందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ,బాంచన్ కాళ్లు మొక్కుతా దొర అన్న చేతులకు బందుక్ ఇచ్చి, మహిళల చేతులకు బడిశెలు ఇచ్చి భూ పోరాటానికి నాంది పలికి, సాయుధ రైతాంగ పోరాటానికి జంగు సైరన్ ఊదిన పోరు బిడ్డ ఐలమ్మ అని ఆయన అన్నారు, అలాంటి వీరనారి ఉక్కు మహిళ ఐలమ్మ ఒక మహిళగా వీరోచితంగా నడిపిన సాయిధ రైతంగ పోరాట స్ఫూర్తి ప్రపంచ చరిత్రలో అతిపెద్ద భూ పోరాటంగా కీర్తి గడిచిందని ఆయన తెలిపారు, కావున తెలంగాణ పోరుగడ్డపై పుట్టిన ప్రతి వ్యక్తి కి ఐలమ్మ చరిత్ర పోరాట స్ఫూర్తి తెలిసేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఐలమ్మ జయంతి వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించాలని, హైదరాబాద్ ట్యాంక్ బండ్ పై ఐలమ్మ విగ్రహాన్ని ప్రతిష్టించాలని ఆయన డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో మునగాల రజక సంఘంనాయకులు ముక్కోళ్ల వెంకటేశ్వరరావు, తంగేళ్ల యాదగిరి, తంగేళ్ల వెంకన్న, తంగేళ్ల శివ, మంగయ్య,సాంబశివరావు, నాగరాజు, సందీప్, ముస్కు సురేష్, నరేష్ గరిడేపల్లి బుచ్చిబాబు, కొమరాజు శివ, గుంటిపల్లి పవన్, చింతల బుచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణరాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు పథకం"

### - ఒకటవ వార్డు ఇల్లు నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న లబ్ధిదారులు"పార్టీనాయకులు

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: సెప్టెంబర్ 26**

మునగాల:మండలపరిధిలో తాడువాయి గ్రామం ఒకటో వార్డు ఇల్లు నిర్మాణం కి భూమిపూజ .... మంజూరైన లబ్ధిదారుల తో ఇందిరమ్మకమిటీసభ్యులు కొలిశెట్టి రాంబాయిమ్మ,మాలోత్ మహేష్ నాయక్. జిల్లేపల్లి శ్రీను జిల్లేపల్లి అక్కమ్మ,వట్టెలపు సైదులు,మండల బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలిశెట్టి బుచ్చి పాపయ్య గారు జిల్లాఅధికార ప్రతినిధి మాతంగి బసవయ్య, సొసైటీ డైరెక్టర్ గట్టు ఉపేందర్ రావు,ఈసందర్భంగా గ్రామస్తులు స్థానిక నాయకులు భూక్య బిక్షం మాలోత్ బాలు,వీరన్న, మాలోత్ గన్యా వాంకుడోత్ సైదా నాయక్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలోపాల్గొన్నారు.

ఈ కార్యక్రమం విజయవంతం చేశారు ఈసందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొలిశెట్టి బుచ్చిపాపయ్య మాట్లాడుతూ... ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా నిరుపేద కుటుంబాలకు సొంతింటి కల నెరవేర్చు లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుంది.



# జీసీసీ ద్వారా కాపీ రైతులకు రుణాలు

### - జీసీసీ మేనేజర్ కుమారస్వామి

**ముంచంగిపుట్టు నీలగిరి వార్త ప్రతినిధి**

జీసీసీ ద్వారా 50 మంది గిరిజన కాపీ రైతులకు రుణాలు మంజూరయ్యాయని జీసీసీ మేనేజర్ పాంగి కుమారస్వామి తెలిపారు.స్థానిక జీసీసీ గోదాము శుక్రవారం ఆయన తనిఖీ చేశారు.నిలువ ఉన్న సరుకులు వివరాలు తెలుకొని, పరిశీలించారు.రికార్డులు తనిఖీ చేశారు.ఈ సందర్భంగా మేనేజర్ కుమారస్వామి మాట్లాడుతూ రేషన్ సరుకులు సకాలంలో డిపోలకు సరఫరా చేయడం, రేషన్దారులకు అందించడం జరుగుతుందని,గిరిజన సహకార సంస్థ ద్వారా కించాయిపుట్టు, జర్రెల, కరిముఖిపుట్టు, ఏనుగురాయి, పెదగూడ, కిలగాడ, దొడిపు ట్టు పంచాయితీల్లో పలు గ్రామాలకు చెందిన 50 మంది కాపీ రైతులకుప 3లక్షల25వేలు రుణాలు మంజూరు చేయడం జరిగిందని, రైతుల ఖాతాలలో సోమ్ము జమ అయిందని రుణాలు పొందిన కాఫీ రైతులు వారి పంటను జీసీసీ మాత్రమే అమ్మాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జీసీసీ గోదాము సూపరింటెండెంట్ మొశ్యా రామ్మూర్తి, జీసీసీ సిబ్బంది పాల్గొన్నారు.



# ఉచితపశువైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**మద్దిరాల నీలగిరి వార్త సెప్టెంబర్ 27**

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండలంలో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది మండల పరిధిలోని చందుపట్ల గ్రామంలో శుక్రవారం తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత పశు వైద్య శిబిరానికి తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఉచిత పశు వైద్య శిబిరాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచిత పశు వైద్య శిబిరాన్ని మండలంలోని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు శిబిరంలో పశువులకు కావలసిన మందులను పంపిణీ చేస్తున్నామని వాటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని పశువులను సీజనల్ వ్యాధులనుండి రక్షించుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న డైరెక్టర్లు కొమ్ము వెంకన్న పాక అమృతమల్లు బానోత్ శ్రీను మండల కిసాన్ సెల్ అధ్యక్షులు వాసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి గ్రామ శాఖ అధ్యక్షులు తీకుల సుధాకర్ రెడ్డి మామిడి వెంకటయ్య కొమ్ము అంజయ్య పశు వైద్య అధికారులు సుస్మిత శంకర్ భాస్కర్ గోపాలమిత్రలు నాగెల్లి శ్రావణ్ ఎల్లబోయిన లింగమూర్తి రమేష్ రైతులు తదితరులు పాల్గొన్నారు.



# దుర్గామాతకు మహిళల సామూహిక కుంకుమార్చన

### 5వ రోజు మహా లక్ష్మీదేవిగా దర్శనమిచ్చిన దుర్గా మాత

### నవభారత్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా దేవి నవరాత్రుల ఉత్సవాలు

**నీలగిరి వార్త పాలకీడు**



పాలకీడు మండలం మూసి ఒడ్డు సింగారం గ్రామంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవంలో భాగంగా ఐదవ రోజు నవ భారత్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారు శుక్రవారం శ్రీ మహా లక్ష్మీ దేవి గా భక్తులకు దర్శనం ఇచ్చింది. ఈ సందర్భంగా అయ్యగారు నరసింహ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ మహా లక్ష్మీదేవి అలంకరణ చేయించి భక్తులచే కుంకుమార్చనలు నిర్వహించారు. మహిళలు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు.వేద మంత్రాలూ, పూజలతో, భవాని భక్తులు జై భవాని అనే భక్తుల నినాదాలతో అమ్మవారి మండపం పరిసరాల్లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు కుంకుమార్చన అనంతరం ఆ దుర్గమాత అమ్మవారి ఆశీస్సులను అందుకొని తీర్థప్రసాదాలను స్వీకరించారు.ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు, మహిళలు, నవ భారత్ యూత్ కమిటీ సభ్యులు, చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పాలకీడు మండల కేంద్రంలో మంత్రి పర్యటన నల్ల మాద ఉత్తంకుమార్ రెడ్డి

**నీలగిరి వార్త పాలకీడు**

జవహర్ జానపాడు, బెట్టే తండా లిఫ్ట్ ఇరిగేషన్లు పూర్తి ఐతే పాలకీడు మండలం సస్య శ్యామలం అవుతుందని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.పాలకీడు మండలం అలింగాపురం వద్ద అలింగాపురం నుండి రాఘవాపురం వరకు కోటి రూపాయలతో నిర్మించిన మెటల్ లింక్ రోడ్డు ను శుక్రవారం మంత్రి ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గరిడేపల్లి నుండి అలింగాపురం వరకు 30 కోట్లతో డబల్ రోడ్డు నిర్మించానని తెలిపారు.ట్రైబల్ వెల్ఫేర్ ద్వారా హుజూర్నగర్ నియోజకవర్గం లో గరిడేపల్లి మండలంలో లక్య తండా నుండి కాపుర్య తండా వరకు 60 లక్షలతో, పాలకీడు మండలం లో బాపూజీ తండా నుండి ఆర్ %డ% బి రోడ్ వరకు 40 లక్షలు, గుండ్లపాడు నుండి దేవలతండా వరకు 3 కోట్లు, మఠంపల్లి మండలం,రఘునాథపాలెం నుండి పెదవీడు వరకు 3 కోట్లు రోడ్లు నిర్మించేందుకు నిధులు మంజూరు అయ్యాయని అలాగే కోదాడ నియోజకవర్గంలో అనంతగిరి మండల కేంద్రం నుండి బొజ్జగూడెం తండా వరకు 2.3 కోట్లు, మోతే నుండి గోల్ తండా వరకు 4.0 కోట్లు, నడిగూడెం మండలం రామాపురం నుండి ఎక్లాస్ ఖన్ పేట వరకు 3.2 కోట్లు మొత్తం కోదాడ, హుజూర్నగర్ నియోజకవర్గలలో గిరిజన ప్రాంతాలలో అంతర్గత రోడ్లు నిర్మించేందుకు మొత్తం 20.3 కోట్లు మంజూరు అయ్యాయని తెలిపారు.అనంతరం నేరేడు చర్ల మున్సిపాలిటీలో జానపాడు రోడ్ లో ఎస్ డి ఎఫ్ నిధులు 41.25 లక్షలతో ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ ను మంత్రి స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు.ఈ కార్యక్రమం లో ఎమ్మెల్సీ శంకర్ నాయక్, ఆర్డీఓ శ్రీనివాసులు, పబ్లిక్ హెల్త్ ఎస్ ఈ వెంకటేశ్వర్లు,పంచాయతీ రాజ్ ఈఈ వెంకటయ్య, తహసీల్దార్ కమలాకర్, మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి, డి ఈ రమాదేవి, ఏ ఈ స్వాతి, మున్సిపల్ అధికారులు, పాలకీడు మండల మాజీ ఎంపీపీ గోపాల్ నాయక్, మాజీ జెడ్పిటిసి మాలోది బుజ్జి మోతిలాల్ , పాలకీడు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఎన్ వి సుబ్బారావు మాజీ సర్పంచ్ బైరెడ్డి జితేందర్ రెడ్డి నాగలక్ష్మి బెల్లంకొండ నరసింహారావు, చప్పుడు నాగిరెడ్డి, నీ మా నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# రామాలయం రాకెట్స్ యూత్ ఆధ్వర్యంలో కుంకుమార్చన

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణంలోని రామాలయం రాకెట్స్ యూత్ 3 వ, శ్రీ దుర్గామాత శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించడంతోపాటు అమ్మవారికి వాడి బియ్యం పోశారు. ఈ సందర్భంగా విశేషంగా హాజరైన మహిళలతో సామూహిక కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవరాత్రుల్లో దుర్గ మాత ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు మహిళలు యువత తదితరులు పాల్గొన్నారు.



# షార్ట్ సర్క్యూట్ తో బేకరీ దగ్ధం

**నీలగిరి వార్త గరిడేపల్లి..**



షార్ట్ సర్క్యూట్ తో బేకరీ పూర్తిగా దగ్ధమైన ఘటన గరిడేపల్లి మండలంలోని గడ్డిపల్లి గ్రామంలో చోటుచేసుకుంది బాధితులు తెలిపిన వివరాల ప్రకారం భూక్య నాగరాజు అనే వ్యక్తి మండలంలోని గడ్డపల్లి గ్రామంలో నందిని బేకరీ పేరుతో బేకరీ షాప్ నిర్వహిస్తున్నాడు. నాగరాజు అతని భార్య ఇద్దరు కలిసి బేకరీ షాప్ లో పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు. అయితే సోమవారం అర్ధరాత్రి 12 గంటల సమయంలో అకస్మాత్తుగా షాప్ నుంచి పొగరావడంతో షాప్ షట్టర్ తీసి చూడగా విధ్యుత్ వైర్ ల వల్ల షాక్ సర్క్యూట్ అయ్యి అప్పటికే షాప్ మొత్తం దగ్ధమైంది. ప్రమాదంలో షాపులోని ఫర్నిచర్ తో పాటు తయారు చేసిన పదార్థాలు మొత్తం సుమారు 5 లక్షల విలువైన వస్తువులు కాలిపోయాయని, కావున ప్రభుత్వం అధికారులు తమను ఆదుకోవాలని వారు కోరారు

# కత్తి కాంతమ్మ మృతి బాధాకరం

### కత్తి కాంతమ్మ దశదిన కార్యక్రమానికి 50 కేజీల రైస్ అందజేసిన అంబేద్కర్ యువజన సంఘంసభ్యులు

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: సెప్టెంబర్ 26**

మునగాల: మండల పరిధిలోని విజయరాపురం గ్రామానికి చెందిన కత్తి కాంతమ్మ దశదిన కార్యక్రమానికి అంబేద్కర్ యువజన సంఘం సభ్యులందరూ కలిసి గ్రామపెద్దలసహకారంతో వారి కుటుంబానికి 50 కేజీల రైస్ ను అందజేయడం జరిగిందని అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు కత్తి శ్రీను ఓ ప్రకటనలో తెలియజేశారు, ఈసందర్భంగా అంబేద్కర్ యువజనసంఘం సభ్యులు మాట్లాడుతూ, అంబేద్కర్ యువజన సంఘం మా కాలనీలో ఎల్లప్పుడూ సేవా కార్యక్రమంలో ముందంజలో ఉంటూ ప్రజల అవసరాలను గుర్తించి, సహాయ సహకారాలు అందించే గొప్ప సంఘంగా నిలుస్తుందని, గ్రామ ప్రజలకు ఐక్యత సహకారం స్ఫూర్తి నింపుతూ ప్రతి చిన్న పెద్ద కార్యక్రమంలో సంఘం భాగస్వామ్యం కావడం ఒక గొప్ప సాంప్రదాయంగా కొనసాగుతుందని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం గౌరవ అధ్యక్షులు రేమిడాల లింగయ్య, మాజీ ఉపసర్పంచ్ కత్తి కోటయ్య, ఎం.ఎస్.పి.జిల్లాప్రధానకార్యదర్శి కొత్తపల్లి అంజయ్యమాదిగ, సోమపంగు రమణయ్య,కత్తి గోపి, కత్తి నాగబాబు, కొత్తపల్లి ఉప్పలయ్య, చంద్రావు, కత్తి వెంకన్న, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు కలిసి కుటుంబానికి అందజేశారు,



# దసరా స్పెషల్ లక్కీడ్రా

**దేవరకొండ నీలగిరి వార్త**




ఆర్టీసీ సంస్థ ప్రయాణికుల కోసం దసరా పండుగ సందర్భంగా వినూత్న కార్యక్రమం చేపట్టిందని దేవరకొండ డిపో మేనేజర్ తల్లాడ రమేష్ బాబు శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 27 నుంచి అక్టోబర్ 6వ తేది వరకు సెమీ డీలక్స్, డీలక్స్,మెట్రో డీలక్స్, సూపర్ లగ్జరీ, లహరి, నాన్ ఏసీ, మరియు అన్ని రకాల ఏసీ బస్సుల్లో ప్రయాణించి తమ టికెట్ వెనకాల పేరు ఫోన్ నెంబర్ అడ్రస్ రాసి ఆయా బస్ స్టేషన్ లలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బాక్సులలో వేయాల్సి ఉంటుందని తెలిపారు. నల్గొండ ఆర్టీసీ రీజియన్ పరిధిలో ముగ్గురు ప్రయాణికులను అక్టోబర్ 8న సాయంత్రం 4 గంటలకు జిల్లా ఉన్నతాధికారుల సమక్షంలో "లక్కీ డ్రా" ద్వారా ఎంపిక చేసి విజేతలుగా ప్రకటించనున్నట్లు తెలిపారు. ప్రథమ బహుమతి రూ.25 వేలు, ద్వితీయ బహుమతి రూ.15 వేలు, తృతీయ బహుమతి రూ.10 వేల చొప్పున ముగ్గురు విజేతలకు నగదు అందజేయనున్నట్లు చెప్పారు. ఈ అవకాశాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ప్రభుత్వ కళాశాలల్లోనే నాణ్యమైన విద్య

**నాంపల్లి నీలగిరి వార్త సెప్టెంబర్ 26:**



ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని ప్రిన్సిపల్ గంధం మోహన్ రావు పేర్కొన్నారు.. ఇంటర్మీడియట్ డైరెక్టర్ కృష్ణా ఆదిత్య ఆదేశాల మేరకు శుక్రవారం కళాశాలలో విద్యార్థుల తల్లిదండ్రులు, అధ్యాపకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ... విద్యార్థుల అభ్యున్నతి కోసం తమ వంతు కృషి చేస్తున్నామన్నారు. విద్యార్థుల హాజరు శాతం పెంచి నాణ్యమైన విద్య అందించేందుకు ఈ ఏడాది నుంచి ముఖ గుర్తింపు హాజరు (ఎఫ్ఆర్ఎస్ )అమల్లోకి వచ్చిందన్నారు. ప్రభుత్వ కళాశాలల్లో విద్యార్థులు వివిధ రకాల పోటీ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ఆన్లైన్ పాఠాలను సైతం అందుబాటులో తీసుకువచ్చినట్లు ఆయన తెలిపారు. విద్యార్థులకు ప్రభుత్వం ఉచిత పాఠ్య పుస్తకాలతో పాటు, ఉపకార వేతనాలను అందిస్తుందన్నారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు తమ విలువైన సూచనలను అందజేశారు ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్పర్సన్ గాలెంక ఇందిర, కళాశాల అధ్యాపకులు శిరీష, బ్రహ్మచారి, మహేశ్వర్ రెడ్డి, లోకేష్, మధుసూదన్ ,సృజన్ కుమార్ ,రజియా బేగం, నరసింహ , శివ తదితరులు పాల్గొన్నారు.

**ఘనంగా బతుకమ్మ సంబరాలు:**

తెలంగాణ ఆడపడుచుల ప్రతీక అయిన బతుకమ్మ సంబరాలను ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు.. విద్యార్థులు అధ్యాపకులు రంగురంగులపువ్వులను ఒక్కొక్కటిగా పేర్చి అందమైన బతుకమ్మలను అలంకరించారు. ఈ సందర్భంగా విద్యార్థినిలు , అధ్యాపకులు చప్పట్లతో బతుకమ్మ పాటలకు నృత్యాలు చేసి అలరించారు.



# శ్రీ మహా లక్ష్మీదేవిగా దర్శనమిచ్చిన శ్రీ సంతోషిమాత

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఐదవ రోజు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషిమాత దేవాలయంలో శుక్రవారం శ్రీ సంతోషిమాత అమ్మవారు శ్రీ మహా లక్ష్మీ దేవి గా భక్తులకు దర్శనం ఇచ్చింది. ఈ సందర్భంగా దేవాలయ అర్చకులు బట్టారము వంశీకృష్ణ శర్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ మహా లక్ష్మీదేవి అలంకరణ చేయించిన భక్తులచే కుంకుమార్చనలు నిర్వహించారు. శుక్రవారం పురస్కరించుకొని ఉద్యాపన వ్రతం, ఒడిబియ్యం , గోపూజ,అమ్మవారికి పవళింపు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. చండీ హెూమం, రుద్ర హెూమం తో పాటు బ్రాహ్మణ ముత్తైదువులకు సుహాసిని పూజ నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ఒడి బియ్యం పోసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అధ్యక్ష కార్యదర్శులు నూక వెంకటేశం గుప్తా బ్రాహ్మండ్లపల్లి మురళీధర్, కోశాధికారి పాలవరపు రామమూర్తి ఉప కోశాధికారి కొత్తా మల్లి కార్జున్,ఉపాధ్యక్షులు పబ్బా ప్రకాశరావు, నరేంద్రుని విద్యాసాగర్ రావు, బేలిదే అశోకు, తాళ్ళపల్లి రామయ్య దేవరశెట్టి సోమయ్య, బ్రాహ్మండ్లపల్లి దేవిదత్తు, మహంకాళి ఉపేందర్, చింతా వెంకన్న, నూకా ముత్యాలమ్మ, బ్రాహ్మణుల పల్లి నాగమణి, శోభ,కక్కిరేణి పద్మ, గాయం శ్రీదేవి, పాటి వనజ, కర్నాటి సూర్య కళ,కంచర్ల లీల, యాస లక్ష్మీ, అశోక లక్ష్మి,భక్తులు మనసాని రామమూర్తి,వాసా కృష్ణ, రాచర్ల కమలాకర్, నూక రవిశంకర్, బ్రాహ్మండ్లపల్లి శివప్రసాద్, అలంకరణ దాతలు కొత్తా ఆంజనేయులు,మిరియాల పవన్,రేపాల కరుణాకర్ , దేవరశెట్టి సత్యనారాయణ,బత్తుల కౌసల్య, శ్రీకాకో ళపు రంగయ్య,తెడ్ల పల్లవి, ముదిరెడ్డి ప్రభావతి , గుడుగుంట్ల శోభ, యామాపద్మజ,భవాని,శివ పార్వతి,కావ్య, రజని,ఓరుగంటి కనకరత్నం, దేవాలయ మేనేజర్ బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.



# నూతన బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా గుడిసె సదానందం

## బాధ్యతల స్వీకరణ అక్టోబర్ 1 నుండి పదవిలో కొనసాగుట

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ కోర్టు బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షునిగా శాత్రాజ్ పల్లి గ్రామానికి చెందిన సీనియర్ న్యాయవాది గుడిసె సదానందం శుక్రవారం బార్ అసోసియేషన్ హాల్లో ప్రస్తుత అధ్యక్షులు గుండ రవి చేతుల మీదుగా బాధ్యతలు స్వీకరించారు అక్టోబర్ 1 నుండి ఆయన పదవిలో కొనసాగనున్నారు ఈ సందర్భంగా సదానందం మాట్లాడుతూ బార్ అసోసియేషన్ అభివృద్ధికి నా వంతు సహాయ సహకారాలు అందిస్తూ అడ్వకేట్ల సమస్యలపై పోరాడుతానని తెలిపారు 2025 మార్చిలో జరిగిన ఎన్నికల్లో గుండ రవి గుడిసె సదానందం అధ్యక్ష స్థానానికి పోటీ పడగా ఇద్దరికీ చెరి సమానంగా ఓట్లు రావడంతో డ్రా పద్ధతిన చెరి ఆరు నెలలు అధ్యక్ష స్థానంలో కొనసాగాలని నిర్ణయం జరిగింది.ఆ నిర్ణయం మేరకు మొదటి ఆరు నెలలు గుండ రవి పదవిలో కొనసాగగా, 2025 అక్టోబర్ 1 నుండి 2026 మార్చి 31 వరకు గుడిసె సదానందం పదవిలో కొనసాగనున్నారు.



# అమ్మవారు 3,46,000 రూ " తో అలంకరణ గుడుగుంట్ల పాలెం శివాలయ గుడిలో

**నీలగిరి వార్త పాలకీడు**



పాలకీడు మండలం గుడిగుంట్ల పాలెం గ్రామంలో శివాలయ దేవాలయంలో కనకదుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మహాలక్ష్మి దేవి అవతారం సందర్భంగా అమ్మవారికి 3,46,000 వేల రూపాయలు అక్షరాల మూడు లక్షల నలభై ఆరు వేలరూపాయల తోటి కొత్త రూపాయల దండలతోటి తోరణాలుగా చేసి అమ్మవారికి సమర్పించడం జరిగింది.మహిళలు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు.

ఇట్టి కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ భూషి పల్లి వెంకటరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి,సురేందర్ రెడ్డి, వెంకటాచారి, ఉపేందర్ రెడ్డి, కనకదుర్గమ్మ ఉత్సవ కమిటీ వారు పాల్గొన్నారు.

# సిపిఐ జాతీయ కార్యదర్శి గా పల్లా వెంకట్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేసిన సిపిఐ నాయకులు

**దేవరకొండ నీలగిరి వార్త**

పంజాబ్ రాష్ట్రంలోని చండీఘూర్ లో ఈనెల 21నుండి25 వరకు జరిగిన సిపిఐ 25వ,జాతీయ మహాసభలలో నూతనంగా జాతీయ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైన మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ పల్లా వెంకట్ రెడ్డి ని శుక్రవారం హైదరాబాదులోని వారి నివాసంలో కలిసి శాలువాతో సన్మానించి,పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపిన సిపిఐ జిల్లా సమితి సభ్యులు వల్లమల్ల ఆంజనేయులు,సిపిఐ పడమటిపల్లి గ్రామ శాఖ కార్యదర్శి పల్లా రంగారెడ్డి,మాజీ సర్పంచ్ లు కిన్నెర యాదయ్య, కడారి రాములు, మాజీ ఉప సర్పంచ్ కాటం గోవర్ధన్, తదితరులున్నారు.



# సాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

**దేవరకొండ నీలగిరి వార్త**

వీరనారి సాకలి ఐలమ్మ పోరాటం చరిత్ర ఎప్పుడు మర్చిపోలేదని దేవరకొండ రాజస్వ మండలాధికారి రమణారెడ్డి, అన్నారు. శుక్రవారం వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను ఆర్డిఓ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఆమె పోరాట స్ఫూర్తిని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ అయ్యుబ్ ఖాన్, హరీష్ రెడ్డి, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ మా రెడ్డి రజిత వెంకటరామిరెడ్డి

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మున్సిపాలిటీలో బతుకమ్మ సంబరాల్లో భాగంగా ఎల్లారెడ్డి మున్సిపాలిటీ ఉద్యోగులు మరియు మేనేజర్ వసంత ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ మా రెడ్డి రజిత వెంకట్రాంరెడ్డి బతుకమ్మ సంబరాలు పాల్గొని కోలాహలంగా బతుకమ్మ ఆడారు. ఆవాజ్ ఛానల్ తో మాట్లాడుతూ తెలంగాణ ఆడపడుచులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే మదన్ మోహన్ కు ఎల్లారెడ్డి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల తరఫున బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు.

# వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ జయంతి వేడుకలు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా మన్మోహన్ సింగ్ జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది మన్మోహన్ సింగ్ చేసిన సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాగర వెంకటస్వామి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వస్తాది కృష్ణ ఖమ్మం గణేష్ నాయకులు పుల్కం రాజు అబ్దుల్ రజాక్ అక్కనపల్లి నరేష్ కొక్కుల రాజు సాయిని అంజయ్య మరిపెల్లి రాజు తదితరులు ఉన్నారు.



# వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## - బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలంపల్లి సుధాకర్ గౌడ్

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: సెప్టెంబర్ 26**



మునగాల:రాష్ట్రంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల పట్ల తెలంగాణ రాష్ట్ర ప్రజలు అప్రమత్తంగా ఉండాల బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలంపల్లి సుధాకర్ గౌడ్ మాట్లాడుతు....అత్యవసరమైతే తప్ప ఇళ్లలో నుండి బయటికి రాకూడదు,ప్రజలందరూ ప్రయాణాలు వాయిదా వేసుకోవాలి పురాతనమైన ఇళ్లల్లో ఉండే ప్రజలు వెంటనే సురక్షితమైన ప్రాంతాలకు చేరుకోవాలని అదేవిధంగా ప్రజలు నదులు కాలువలు వాగులు లోతట్టు ప్రాంతాలకు వెళ్ళకూడదని సూచించారు. రైతన్నలు జర పైలం పొలాల దగ్గరికి పోతున్న రైతన్నలకు రైతు కూలీలకు ముఖ్యంగా విద్యుత్ మోటార్ల వద్ద జాగ్రత్తలు వహించాలి. విద్యుత్ స్తంభాలను గాని, వైర్లను కానీ చేతులతో తాకకకూడదు. నీరు నిలువ ఉన్న విద్యుత్ స్తంభాల దగ్గర నుండి వెళ్లారాదు..

రాష్ట్రంలో ఉన్న దుర్గ భవాని మండపాల దగ్గర ఉత్సవ కమిటీ మిత్రులు జాగ్రత్త వహించాలి రాష్ట్రంలో దుర్గ భవాని మండపాల దగ్గర ఉత్సవ కమిటీలు నిమగ్నమై ఉంటున్న అన్ని కమిటీ యూత్ మిత్రులందరికీ వర్షాలు ముమ్మరంగా కురుస్తున్నవి కావున ఉత్సవ కమిటీ సభ్యులందరూ కూడా జాగ్రత్త వహించవలసిందిగా కోరుకుంటున్న ఎట్టి పరిస్థితుల్లో అజాగ్రత్తగా ఉండదని ముఖ్యంగా లైటింగ్ విషయంలో మైక్ విషయంలో కరెంటు సరఫరాని జాగ్రత్తగా గమనించి ఈ తొమ్మిది రాత్రులు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ముగించి దుర్గ భవాని శోభాయాత్రని ఆనందంతో ముగించాలని పోలంపల్లి సుధాకర్ గౌడ్ ఒక పత్రికప్రకటన లో తెలిపారు.

# ఎనిమిది వందల నలభై కేజీల నల్ల బెల్లం 80 కేజీల పట్టిక పట్టివేత

**దేవరకొండ నీలగిరి వార్త**

పేర్వాల నేరేడుగొమ్ము రోడ్లో దేవరకొండ సీఐఆదేశాల మేరకు రూట్ వాచ్ చేస్తుండగా టాటా ఏసీ వాహనం లో 840 కేజీలనల్ల బెల్లం 80 కిలోల పటిక పట్టుకోవడమైనది దేవరకొండ ఎక్సైజ్ శ్రీనివాస్ నాయక్ తెలిపారు. ఈ రైడ్ లో ఎస్సై లు నరసింహ , వీరబాబు ,సిబ్బంది బి.కృష్ణ, ఎన్.కృష్ణ , ఎం. కృష్ణ , వేణుగోపాల్ రెడ్డి , సైదులు ,భాస్కర్ పాల్గొన్నారు.




# చిట్యాల చాకలి ఐలమ్మ 130 వ జయంతి బీసీ సాధికారిత సంఘం ఘన నివాళులు

## భూమి భుక్తి కోసం భుక్తి వ్యక్తి చాకిరి విముక్తి సమానత్వం కోసం పోరాడిన వీరనారి

## పొలాస నరేందర్ జిల్లా అధ్యక్షులు బీసీ సాధికారిత సంఘం ఉమ్మడి కరీంనగర్ ఉత్తర తెలంగాణ

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

తెలంగాణ వీరనారి,వీర వనిత చిట్యాల చాకలి ఐలమ్మ నేడు 130 వ జయంతి సందర్భంగా వేములవాడ తెలంగాణ చౌక్ లోనీ చాకలి ఐలమ్మ విగ్రహానికి బీసీ సాధికారిత సంఘం ఆధ్వర్యంలో పలువురు బీసీ నేతలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ మాట్లాడుతూ వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కిష్టాపూర్ గ్రామంలో పేద కుటుంబంలో చాకలి ఐలమ్మ జన్మించారని పేద కుటుంబంలో జన్మించిన చాకలి ఐలమ్మ కష్టాల్లో పెరిగిందని చాకలి ఐలమ్మకు ఆరుగురు సంతానమని కుటుంబం చిన్నతనంలోనే తన కండ్ల ముందు దోపిడీలను పెదరికుల కష్టాలను కఠోరమైన జీవనాన్ని చూసి సిన చాకలి ఐలమ్మ చిన్న వయసులోనే అన్యాయాలకు వ్యతిరేకంగా నిలబడే ధైర్య,సహాసాలను పొంది ఒక పోరాట వనితగా తయారయ్యేనని,సామాజిక న్యాయం భుహక్కుల సమాన హక్కుల వెట్టి చాకిరి విముక్తి బడుగు బలహీనవర్గాల అభ్యున్నతి మహిళా చైతన్యం అణగారిన వర్గాల కోసం ఎంతగానో శ్రమించి ఎన్నో పోరాటాలను చేసిన వీర వనిత ఐలమ్మ గారని నరేందర్ అన్నారు ఏడవ నిజాం పాలనలో తెలంగాణ రైతులు ఎదుర్కొంటున్న కష్టాలను బహుజనులు ఎదుర్కొంటున్న వివక్షను మహిళలు ఎదుర్కొంటున్న అన్యాయాలను బానిసత్వాలను ప్రతిఘటించి ఈ పోరాటంలో ముందు నడిచి విజయం సాధించిన వీర వనిత ఐలమ్మ ని నరేందర్ అన్నారు నిజాం నవాబు పాలనలో తెలంగాణ ప్రజలకు జరిగిన అన్యాయాలను ప్రతిఘటించడంతో ఐలమ్మ కుటుంబం ఎంతో నష్ట పోయిందనీ ఎన్నో కష్టాలను ఎదుర్కొన్నారని భర్త కుమారులు చివరికి జైలు వ్యతిరేకిస్తూ ఐలమ్మ చేసిన త్యాగాలు పోరాటాలు మరువలేనివనీ ఐలమ్మ జీవిత చరిత్ర ధైరం పట్టుదల సమూహాబలం మహిళా చైతన్యం సామాజిక న్యాయంకై ఐలమ్మ చేసిన పోరాటాలు త్యాగాలు విలువలను వీరనారి చాకలి ఐలమ్మ జయంతి కార్యక్రమంలో బీసీ సాధికారిత సంఘం నేతలు యేస తిరుపతి మల్యాల దేవయ్య కనపర్తి సుధాకర్ పోతారం రాజబోసు రామస్వామిగౌడ్ సంకుర్తి భూమయ్య దురిషెట్టి నాగరాజు కనపర్తి శ్రీనివాస్ డాక్టర్ అంజయ్య మూలికాల భాస్కర్ సంకూర్తి రాజయ్య మ్యాన రాజేష్ ఎట్టెం సాయి కృష్ణ ఎద్దండి రాము తదితరులు పాల్గొన్నారు.



# బాలల సంరక్షణ కేంద్రాలను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

## బాలల రక్షణ సంరక్షణ కోసం కృషి చేయాలి.

## సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలి

## అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

హనుమకొండ జిల్లాలో ప్రభుత్వ స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాలల సంరక్షణ కేంద్రాలను (చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్స్) శుక్రవారం రోజున అదనపు కలెక్టర్ ఏ వెంకట్ రెడ్డి తనిఖీ చేశారు,అదనపు కలెక్టర్ తో జిల్లా ఇన్స్పెక్షన్ కమిటీ సభ్యులతో కలిసి రెవిన్యూ కాలనీలోని ఒయాసిస్ ఓపెన్ షెల్టర్ ఫర్ బాయ్స్, హన్మకొండలోని మల్లికాంబ మనోవికాస కేంద్రాలను తనిఖీ చేసారు, నిబంధనల మేరకు కనీస ప్రమాణాలు పాటించాలని, ముఖ్యంగా భవనాలకు సంబంధించిన సౌండ్నెస్, ఫిట్నెస్ సర్టిఫికెట్ లను సంబంధిత అధికారులు జారీ చేయుటకు ఇటీవలే సంబంధిత శాఖల అధికారులకు లేఖ రాశామని తెలిపారు, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, శానిటేషన్, వాటర్ ప్యూరిఫికేశన్ సంబంధిత విషయంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు, ఈ సందర్భంగా తనిఖీ చేసిన కేంద్రాలలో డార్మెటరీ, వాష్ రూమ్స్, డైనింగ్ హాల్, పరిసరాలను పరిశీలించారు, రికార్డులను, పిల్లలకు అందిస్తున్న ఆరోగ్య సేవల వివరాలు అడిగి



తెలుసుకున్నారు.
లైసెన్స్ కలిగి నిబంధనలకు అనుగుణంగా చర్యలు తీసుకొనే సంస్థలు తప్పకుండా కనీస ప్రమాణాలు పాటించాలని లేనిచో నిబంధనల మేరకు చర్యలుంటాయని అన్నారు. కార్యక్రమంలో బాల రక్షా భవన్ కో ఆర్డినేటర్ సిహెచ్ అవంతి చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యుడు డాక్టర్ పరికి సుధాకర్, ఇన్చార్జి డిసిపిఓ ఎస్ ప్రవీణ్ కుమార్, ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎం మౌనిక శాయంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏఎన్ఎం క్రిష్ణ కళ, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# అక్టోబర్ 18 లోపు మద్యం షాపుల వేలంలో పాల్గొనుటకు దరఖాస్తులు సమర్పించాలి

## ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్ నాగేంద్ర రెడ్డి

## ఖమ్మం జిల్లాలో 116 మద్యం దుకాణాలకు లైసెన్స్ దరఖాస్తుల ఆహ్వానం

## ప్రతి దరఖాస్తుకు మూడు లక్షల రూపాయల నాన్ రీఫండబుల్ ఫీజు

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి సెప్టెంబర్-26:**

నూతన ఎక్సైజ్ పాలసీలో భాగంగా మద్యం షాపుల నిర్వహణకు ఆసక్తి గలవారు అక్టోబర్ 18 లోపు దరఖాస్తులు దాఖలు చేయాలని జిల్లా ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్ జి. నాగేంద్ర రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2025-27 సంవత్సరానికి ప్రభుత్వ ఆదేశాల ప్రకారం 116 మద్యం షాపుల వేలం కొరకు స్వీకరించే దరఖాస్తులను అక్టోబర్ 18 వరకు స్వీకరించడం జరుగుతుందని, దరఖాస్తుదారుడు మూడు లక్షల రూపాయలను డిడి / చలాన్ రూపేన చెల్లించాలని, ఈ సొమ్ము తిరిగి చెల్లించబడవని అన్నారు. దరఖాస్తుదారుడు జిల్లా మద్యపాన నిషేధ అధికారి, ఖమ్మం పేరిట డిడి తీయాలని, దరఖాస్తుతో పాటు పాన్ కార్డు, ఆధార్ కార్డు సెల్ఫ్ సర్టిఫైడ్ కాపీ, కుల ధ్రువీకరణ పత్రం జత చేయాలని, దరఖాస్తులను ఖమ్మం కొత్త కూరగాయల మార్కెట్ పక్కన ఉన్న ఎక్సైజ్ స్టేషన్ నందు సమర్పించాలని ఆయన తెలిపారు. మద్యం షాపుల దరఖాస్తులను ఖమ్మం లోని లేక్ వ్యూ ఫంక్షన్ హాల్ నందు అక్టోబర్ 23న ఉదయం 11.00 గంటలకు డ్రా ద్వారా కేటాయించడం జరుగుతుందని ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ముదిగొండ ఆర్ఐ-2గా బాధ్యతలు స్వీకరించిన జానీ మియా

**ముదిగొండ, నీలగిరి వార్త సెప్టెంబర్ 26:**



ముదిగొండ మండల రెవెన్యూ కార్యాలయంలో కొత్త రెవెన్యూ ఇన్స్పెక్టర్-2గా షేక్ జానీ మియా గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల ప్రజలకు, రైతులకు, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పనిచేస్తానని తెలిపారు.రెవెన్యూ సంబంధమైన సమస్యలను త్వరగా పరిష్కరించేలా ప్రయత్నిస్తానని భరోసా ఇచ్చారు. సమస్యలు జాప్యం కాకుండా వెంటనే చర్యలు తీసుకుంటానని ఆయన హామీ ఇచ్చారు. మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ సులభంగా సేవలు అందిస్తానని జానీ మియా అన్నారు.

# వీర వనిత ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకం

## - జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి, సెప్టెంబర్-26:**

వీర వనిత చాకలి ఐలమ్మ ప్రదర్శించిన పోరాట స్ఫూర్తి స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. స్థానిక వైరా రోడ్డులోని ప్రభుత్వ వైద్య కళాశాల ఎదురుగా ఉన్న వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద శుక్రవారం జిల్లా వెనక బడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వీరనారి చాకలి ఐలమ్మ 130వ జయంతి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొని చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ సమాజంలోని అసమానత్వానికి ఎదురొడ్డి నిర్భయంగా పోరాటం చేసిన వీరనారి చాకలి ఐలమ్మ అని, జమీందార్ల పాలనలో వెట్టిచాకిరికి వ్యతిరేకంగా అనేక సంఘాలలో ఆమె స్ఫూర్తి నింపారని అన్నారు. చాకలి ఐలమ్మ సంఘ సేవకురాలిగా, భూ, సాయుధ రైతాంగ పోరాటంలో ప్రదర్శించిన పోరాట పటిమతో వీర వనితగా చరిత్రలో నిలిచి, ప్రతి ఒక్కరికి స్ఫూర్తిగా నిలిచారని తెలిపారు. సమాజహితం కొరకు పోరాడిన మహనీయుల స్ఫూర్తి, వారి త్యాగాలు, గొప్పతనం ప్రజలకు తెలిసేందుకు రాష్ట్ర ప్రభుత్వం వారి జయంతిని అధికారికంగా నిర్వహిస్తుందని అన్నారు. చాకలి ఐలమ్మ కు గుర్తింపు అందించడంలో భాగంగా కోఠిలోని మహిళ యూనివర్సిటీకి ప్రభుత్వం చాకలి ఐలమ్మ పేరు పెట్టిందని అన్నారు.
తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి స్ఫూర్తిగా నిలిచి, తెలంగాణ ప్రజల పోరాట స్ఫూర్తిని, మహిళా శక్తిని ప్రపంచానికి చాటి చెప్పిన వీర వనిత చాకలి ఐలమ్మ అని అటువంటి వీర వనితను స్మరించు కోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పేద ప్రజల భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం భూ భారతి తీసుకొని వచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారిణి జి. జ్యోతి, కార్పొరేటర్ 43వ డివిజన్ క్లైమేట్, రజక కులసంఘ నాయకులు, బిసి కుల సంఘ నాయకులు బొడ్డు ఉపేందర్, జక్కుల వెంకటరమణ, కనతాల నరసింహారావు, తుపాకుల ఎర్రగొండ స్వామి,గజ్జల్ల వెంకన్న, పడిగల కృష్ణవేణి, కృష్ణారావు, రేగళ్ల సీతారాములు, సత్తెనపల్లి శ్రీను, అన్నారపు వెంకటేశ్వర్లు, బాసటి హనుమంతరావు, మాచర్ల వేలాద్రి, మేకల సుగుణ రావు, అమర గాని వెంకటేశ్వర్లు, కూరాకుల నాగభూషణం, పేల్లూరి విజయకుమార్, కత్తి



నెహ్రూ గౌడ్, దుప్పటి నగేష్, కూరాకుల నాగభూషణం, భూక్య జ్యోతి, మల్లపు సోమరాజు, దుంపటి నగేష్, మాచర్ల వేలాద్రి, బీరెల్లి సీతారాములు, దొనకొండ ముత్తయ్య, వట్టి కోట అప్పారావు, పగిళ్ల బుచ్చిబాబు, ఆరి ప్రసాద్, నెల్లుట్ల వెంకన్న, కాకులారం నరసింహారావు, అధికారులు, సహాయ వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారులు, ఖమ్మం జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ కార్యాలయం సిబ్బంది, వసతిగృహ సంక్షేమ అధికారులు రజక సంఘ నాయకులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ జయంతి వేడుకల్లో ముదిగొండ సొసైటీ చైర్మన్ ఎలాగొండ స్వామి

**ముదిగొండ నీలగిరి వార్త సెప్టెంబర్ 26:**



జిల్లా కలెక్టరేట్‌లో గురువారం చాకలి ఐలమ్మ జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ముదిగొండ మండల సొసైటీ చైర్మన్ తుపాకుల ఎలాగొండ స్వామి జిల్లా కలెక్టర్‌తో కలిసి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తరువాత మాట్లాడిన ఎలాగొండ స్వామి మాట్లాడుతూ చాకలి ఐలమ్మ తెలంగాణ చరిత్రలో ప్రత్యేక స్థానం దక్కించుకున్నారని అన్నారు. ఆమె రైతుల భూముల కోసం అణచివేతకు, అన్యాయాలకు ఎదిరించి పోరాడిన ధైర్యవంతురాలని పేర్కొన్నారు. ఐలమ్మ పోరాటం భవిష్యత్ తరాలకు ఎప్పటికీ ప్రేరణగా నిలుస్తుందని ఆయన అన్నారు. ఆమె జీవితం, త్యాగాలు అందరికీ ఆదర్శమని, తెలంగాణ ప్రజలకు గర్వకారణమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, వివిధ సంఘాల ప్రతినిధులు మరియు పలువురు పాల్గొన్నారు.

# కాలం చెల్లిన మందులను దహనం చేసినందుకు పెనాల్టీ

## మెడికల్ ఏజెన్సీ కి రూ.25 వేల జరిమానా

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

కాలం చెల్లిన మందుల (మెడిసిన్స్) ను దహనం చేస్తున్న మెడికల్ ఏజెన్సీ కి రూ.25 వేలు పెనాల్టీ విధించినట్లు బల్దియా ముఖ్య ఆరోగ్యాధికారి డా.రాజారెడ్డి తెలిపారు.ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ శుక్రవారం బల్దియా పరిధి 28 వ డివిజన్ సంతోషి మాత కాలనీ ప్రాంతం లో బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ ఆకస్మిక పర్యటన చేస్తున్న తరుణం లో కాలం చెల్లిన (గడువు తీరిన మెడిసిన్స్)ను హిందుస్థాన్ ఏజెన్సీ కి చెందిన సిబ్బంది దహనం చేయడం గమనించిన కమిషనర్ వారిని విచారించగా గడువు తీరిన మెడిసిన్స్ ను దహనం చేస్తున్నట్లు సదరు యాజమాన్యం తెలిపిన క్రమం లో సదరు మెడికల్ ఏజెన్సీ కి జరిమానా విధించాలని కమిషనర్ ఆదేశించిన మేరకు ప్రజల ఆరోగ్య సంరక్షణ దృష్ట్యా రూ.25 వేలు జరిమానా విధించడం జరిగిందని, నగరం లోని మెడికల్ ఏజెన్సీ లు మెడికల్ షాపు నిర్వాహకులు గడువు తీరిన మెడిసిన్స్ తమ వద్ద నిల్వ ఉంటే సదరు కంపెనీకి తిరిగి అందజేయాలని, వాటిని కాల్చడం (మండిన్చడం) వల్ల పర్యావరణానికి విఘాతం కలగడం తో పాటు వాటి నుండి వచ్చే కాలుష్య కారకాలు మనుషుల ఆరోగ్యం పై పెను ప్రభావాన్ని చూపుతాయని కావున మెడికల్ ఏజెన్సీ దారులు బల్దియా కు సహకరించాలని ఈ సందర్భం ఆయన నిర్వాహకులను కోరారు.

# నర్సంపేట ఆలయం లోని కంచు గంట మాయం

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలోని మాదన్నపేట చెరువు కట్టపై ఉన్న శ్రీ రామలింగేశ్వరస్వామి ఆలయంలోని గంటను గుర్తు తెలియని దుండగులు దొంగలించారు. శుక్రవారం ఉదయం ఆలయానికి వెళ్లిన పూజారి గంట మాయమైన విషయాన్ని గమనించి ఆలయ కమిటీ సభ్యులకు తెలియజేశారు. ఎవరికైనా సమాచారం తెలిస్తే ఆలయ కమిటీకి తెలియజేయాలని కోరారు.



# అక్టోబర్ 19న ఉర్సుగుట్ట వద్ద నరకాసుర వధ కార్యక్రమాలు

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

దీపావళి పండుగ సందర్భంగా ఉర్సు గుట్ట వద్ద అక్టోబర్ 19వ తారీఖున జరుగు నరకాసుర వద ఉత్సవములు అతి వైభవంగా జరుగుటకు మన దేవాదాయ శాఖ మంత్రివర్యులు కొండ సురేఖ మురళీధర్ సహకారం తీసుకుంటామని నరకాసురవద ఉత్సవ కమిటీ అధ్యక్షులు మరుపల్ల రవి అన్నారు 26వ తారీఖున జరిగిన నరకాసురవ ఉత్సవ కమిటీ కార్యవర్గ సమావేశానికి అధ్యక్షత వహించి మాట్లాడినారు గత 23 సంవత్సరాల నుండి నరకాసుర వద ఉత్సవాలు ఎంతో వైభవంగా జరుగుతున్నవని నేటి ప్రజలు భక్తి భావంతో మెదులుచున్నారన్నారు నరకాసురవద ఉత్సవాలకు వచ్చే ప్రజలకు ఇబ్బందులు పడకుండా అన్ని విధాల సౌకర్యములు ప్రభుత్వం నుండి కల్పించుటకు మంత్రి కొండ సురేఖ మురళీధర్ రావు మేయర్ గుండు సుధారాణి జిల్లా కలెక్టర్ సత్య శారద సి పి సన్ ప్రీత్ సింగ్ మహానగర పాలక సంస్థ కమిషనర్ చాహత్ బాజ్పాయ్ కు వినతిపత్రం ఇస్తామని గత సంవత్సరంలో జరిగిన ఉత్సవాలు లోటు బడ్జెట్ తో నిర్వహించినమని ఇప్పటి ఉత్సాహాలకు అగు ఖర్చులు స్వచ్ఛందంగా దాతలు ముందుకు రావాలని అధ్యక్షులు మరుపల్ల రవి కోరి నారు నరకాసురవధ ఉత్సాహ క మేటి మాజీ ప్రధాన కార్యదర్శి శతపతి శ్యామల రావు అకాల మరణానికి వారి ఆత్మకు శాంతి చేకూరాలని వారి సేవలను గుర్తు చేసుకుని సమావేశం రెండు నిమిషాలు మౌనం పాటించినారు ఇట్టి సమావేశంలో ప్రధాన కార్యదర్శి కనుకుంట్ల రవి ఉపాధ్యక్షులు ఆవునూరి రామ్మూర్తి దూడే బాలమురెల్లి కోశాధికారి మరుపల్ల గౌతం ఉప కోశాధికారి కోరె సాంబమూర్తి సహాయ కార్యదర్శి వనం కుమార్ ఆవు నూరి రామన్న శెట్టి మోహన్ కార్యనిర్వాహక కార్యదర్శి తవటం నరసింహ ఆర్గనైజర్ ఆవు నూరి ఐలేశం కార్యవర్గ సభ్యులు మరుపల శివ గౌడ రామ్ తదితరులు పాల్గొన్నారు.



# ఐదవ రోజు శ్రీ మహాలక్ష్మి దేవి గా దర్శనం

**ఉమ్మడి జిల్లా ప్రతినిధి నీలగిరి వార్త**

రామారెడ్డి మండల కేంద్రంలో దుర్గ మాత శరన్నవరాత్రులను ఘనంగా భక్తి శ్రద్ధలతో పూజించారు. శుక్రవారం రోజు శ్రీ మహాలక్ష్మి రూపంలో పూజలు నిర్వహించారు. భవాని మాల ధరించిన భక్తులు ఉదయం సాయంత్రం పూజా కార్యక్రమంలో పాల్గొని వారు అమ్మవారి సేవకులుగా పూజలు నిర్వహిస్తున్నారు.
శుక్రవారం రోజు శ్రీ మహాలక్ష్మి రూపంలో అమ్మవారికి రామారెడ్డి యూత్ పోస్ట్ ఆఫీస్ వద్ద పూజలు నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమంలో దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యులు మరియు రామారెడ్డి గ్రామ ప్రజలు యువతి యువకులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.



# కలెక్టరేట్ లో ఘనంగా బతుకమ్మ వేడుకలు

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి, సెప్టెంబర్-26:**

తెలంగాణ సంస్కృతీ, సంప్రదాయాలకు ప్రతీకగా నిర్వహించే బతుకమ్మ వేడుకలు కలెక్టరేట్ లో ఘనంగా నిర్వహిస్తున్నారు. ఆరో రోజు శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ లో మార్కెటింగ్, వ్యవసాయ, ఉద్యానవన శాఖల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన అలిగిన బతుకమ్మ వేడుకలలో అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. బతుకమ్మ వేడుకలలో భాగంగా ప్రత్యేకంగా బతుకమ్మలను పేర్చి పూజలు చేసి, వాటి చుట్టూ తిరుగుతూ బతుకమ్మ, బతుకమ్మ ఉయ్యాలో... బంగారు బతుకమ్మ ఉయ్యాలో.... అంటూ ఆట, పాటలతో సందడి చేశారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు అనుగుణంగా నిర్వహించుకుంటున్న బతుకమ్మ పండుగలో తొమ్మిది రోజులు రకరకాలుగా గౌరమ్మను కొలుచుకొంటూ, కలిసి కట్టుగా అందరూ ఒకేచోట చేరి ఆడుతూ, పాడుతూ బతుకమ్మను పూజించుకొంటారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతరావు, జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఏ. అలీమ్, మద్దులపల్లి మార్కెట్ కార్యదర్శి ఆంజనేయులు, వైరా మార్కెట్ కార్యదర్శి మొహసీన్ సుల్తానా, మార్కెటింగ్ శాఖ సిబ్బంది రామకృష్ణ, సాదిక్, యశోద, పద్మ, శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# ముదిగొండ తహశీల్దార్ కార్యాలయంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

**ముదిగొండ, నీలగిరి వార్త సెప్టెంబర్ 26:**

ముదిగొండ తహశీల్దార్ కార్యాలయంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. తహశీల్దార్ సునీతా ఆదేశాల మేరకు డిప్యూటీ తహశీల్దార్ లక్ష్మీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రెవిన్యూ సిబ్బంది అందరూ కలిసి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. డిప్యూటీ తహశీల్దార్ లక్ష్మీ మాట్లాడుతూ చిట్యాల ఐలమ్మ తెలంగాణ సాయుధ పోరాటంలో వీర వనితగా నిలిచిందని పేర్కొన్నారు. ఆమె భూస్వాముల అన్యాయాలు, వెట్టిచాకిరీకి వ్యతిరేకంగా పోరాడి ప్రజలకు ధైర్యం చూపించిందని తెలిపారు.ఐలమ్మ ధైర్యసాహసాలు భవిష్యత్ తరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని, ఆమె పోరాటం బహుజన ఆత్మ గౌరవానికి ప్రతీక అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ నాగలక్ష్మి, రెవిన్యూ ఇన్స్పెక్టర్లు కళ్యాణి, జానీ మియా, జూనియర్ అసిస్టెంట్ జ్యోతి రవీంద్ర, జీపీఓలు, ఇతర రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



# ఘనంగా వీరనారి చాకలి ఐలమ్మ జయంతి

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసిన ఎంపీ కడియం కావ్య, మేయర్ సుధారాణి, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, కలెక్టర్ స్నేహ శబరీష్, జిడబ్ల్యూఎంసి కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, తదితరులు హనుమకొండ వీరనారి చాకలి ఐలమ్మ జయంతి కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు.

తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో భాగంగా హనుమకొండ న్యూ శాయంపేట జంక్షన్ వద్ద ఉన్న వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహానికి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, నగర మేయర్ గుండు సుధారాణి, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, హనుమకొండ, వరంగల్ జిల్లాల అదనపు కలెక్టర్లు వెంకట్ రెడ్డి, సంధ్యారాణి, ఇతర అధికారులు, కుల సంఘాల నాయకులు వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా మాచిదేవ ట్రస్ట్ భవనంలో వీరనారి చాకలి ఐలమ్మ చిత్రపటానికి ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, కలెక్టర్ స్నేహ శబరీష్, తదితరులు పూలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ వరంగల్ ఆర్డీవోలు రాథోడ్ రమేష్, సత్యపాల్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ అధికారులు, కుల సంఘం నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.



# వరద నీరు నిలవకుండా చర్యలు చేపట్టండి

### నగర మేయర్ గుండు సుధారాణి

### బాలసముద్రం ఫ్రీడం పార్క్ ప్రాంతం లో శానిటేషన్ పరిశీలన

**వరంగల్ బ్యూరో నిలగిరి వార్త.**

వరద నీరు నిలవకుండా చర్యలు చేపట్టాలని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు.శుక్రవారం బల్దియా పరిధి లోని హన్మకొండ బాలసముద్రం ప్రాంతం లోని ఫ్రీడం పార్క్ సమీపం లో పలు ప్రాంతాల తో పాటు వరంగల్ పరిధి రామన్న పేట ప్రాంతం లో శానిటేషన్, ఇంజనీరింగ్ తనిఖీలు చేపట్టారు.

ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు నగరం లోని పలు ప్రాంతాలలో వరద నీరు నిలిచే అవకాశం ఉంటుందని అట్టి ప్రాంతాల్లో ఎప్పటికపుడు నీటిని తొలగించాలని అన్నారు.ఇదే ప్రాంతం లో జే సి బి నుండి టిప్పర్ లోకి తరలిస్తున్న చెత్త తరలింపు విధానాన్ని మేయర్ పరిశీలించారు.వరంగల్ పరిధి రామన్న పేట ప్రాంతం లో వెంకటేశ్వర స్వామి ఆలయం వెనుక వైపు ప్రాంతం లో వరద నీరు నిలిచిన నేపథ్యం లో ఆ ప్రాంతం లో పర్యటించి నీటిని తొలగించేలా అధికారులను ఆదేశించారు.పై నుండి వచ్చే వరద నీరు తో పాటు చెత్త చెదారం డ్రైన్ లలో పేరుకుపోవడం వల్ల నీరు నిలుస్తుందని వర్షాకాలం ముగిసేవరకు ఈప్రాంతం పై ప్రత్యేక దృష్టి సారించి చెత్తను ఎప్పటికప్పుడు తొలగించాలని నీరు సాఫీగా వెళ్ళిపోవడానికి వీలుగా అవసరం మేరకు డ్రైన్ పై కప్పు తొలగించి చెత్తను తొలగించాలని ఈ పరిస్థితి పునరావృతం కాకుండా ఉండడానికి మురికి కాలువలు ప్రజా మరుగుదొడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఈ సందర్భం గా మేయర్ అన్నారు.

ఈ కార్యక్రమం లో సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి ఎం హెచ్ ఓ డా.రాజేష్ సానిటరీ సూపర్ వైజర్ లు గోల్కొండ శ్రీను నరేందర్ ఏ ఈ రాగి శ్రీకాంత్ శానిటరీ ఇన్స్పెక్టర్ అనిల్ వర్క్ ఇన్స్పెక్టర్ కంటేష్ తదితరులు పాల్గొన్నారు.




# నర్సంపేటలో పూలే దంపతుల విగ్రహ ఏర్పాటుకు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కి వినతిపత్రం

## - వినతిపత్రం అందజేస్తున్న బీసీ కుల సంఘాల నాయకులు

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలోని పూలే దంపతుల విగ్రహాన్ని నెహ్రూ పార్కు దగ్గర సెంట్రల్ బ్యాంక్ ఎదురుగా ఉన్న జ్యోతిరావు పూలే జంక్షన్ వద్ద ఉన్న డివైడర్ వద్ద ఏర్పాటు చేసుకోవడానికి బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు, నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా ఓబిసి చైర్మన్ ఓర్సు తిరుపతి బీసీ నాయకులతో కలిసి నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి కి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ నర్సంపేట పట్టణంలోని నెహ్రూ పార్కు దగ్గర సెంట్రల్ బ్యాంక్ ఎదురుగా జ్యోతిరావు పూలే జంక్షన్ వద్ద గత కొన్ని సంవత్సరాలుగా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పూలే దంపతుల జయంతి, వర్ధంతులతో పాటు పలు సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆ ప్రాంగణాన్ని జ్యోతిరావు పూలే జంక్షన్ గా నామకరణం చేయడం జరిగిందని వివరించారు. పూలే దంపతుల విగ్రహా ఏర్పాటు కోసం గతంలో అనగా 26 అక్టోబర్ 20 అక్టోబర్ 2024 న నర్సంపేట మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగిందని తెలిపారు. అంతే కాకుండా గత దశాబ్ద కాలంగా ఆ కూడలిలో చేసిన కార్యక్రమాల ప్రతులను వినతిపత్రంతో జతగా చేసి ఇవ్వడం జరిగిందని అన్నారు. కావున మీరు అనుమతి ఇప్పించినచో మహానీయులైన జ్యోతి రావు పూలే విగ్రహ స్థాపనకు పూలే జంక్షన్ లో ఏర్పాటు చేసుకోవడానికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి మున్సిపల్ కమిషనర్ కు అనుమతి ఇవ్వగలరని ఆదేశించడం జరిగిందని అన్నారు. పూలే దంపతుల విగ్రహ ఏర్పాటుకు సహకరించిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కి బీసీ సంక్షేమ సంఘం నర్సంపేట నియోజకవర్గం తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు



తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్, కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా ఓబిసి చైర్మన్ ఓర్సు తిరుపతి, బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు జీజుల సాగర్, మాజీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, బీసీ సంక్షేమ సంఘం ఆర్టీసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వేముల రవి గౌడ్, వరంగల్ జిల్లా యువజన సంఘం అధ్యక్షులు కడారి సురేష్ యాదవ్, మాజీ సర్పంచ్, బీసీ మహిళా నాయకురాలు చిలువేరు రజినీభారతి, పట్టణ మాజీ కౌన్సిలర్లు ఎలకంటి విజయ్ కుమార్, ములుకల సాంబయ్య ముదిరాజ్, బీసీ మండల నాయకులు, విశ్వబ్రాహ్మణ సంఘం డివిజన్ అధ్యక్షుడు గాండ్లోజు సురేంద్రాచారి, బీసీ పట్టణ ఉపాధ్యక్షుడు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్, పట్టణ యూత్ అధ్యక్షుడు గోపగాని నాగరాజు గౌడ్, శీరంశెట్టి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ భద్రకాళి అమ్మవారి శరన్న శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా ఐదవ రోజు లలిత త్రిపుర సుందరి అలంకరణ, పల్లకి సేవ, శేష వాహన సేవ

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధి గాంచిన శ్రీ భద్రకాళి దేవస్థానంలో శ్రీ భద్రకాళి దేవి శరన్నవరత్ర మహెూత్సవములు ఐదవ రోజుకు చేరుకున్నాయి. ఐదవ రోజు కార్యక్రమాలలో భాగంగా ఉదయం గంటలు 04-00లకు అర్చకులు నిత్యాహ్నికం నిర్వర్తించి అమ్మవారిని లలితా మహా త్రిపుర సుందరి గా అలంకరించడానికి అంగీకార ప్రార్ధన జరిపి సూచన వచ్చిన వెంటనే అమ్మవారిని రాజరాజేశ్వరీ లలిత గా అలంకరించి పూజారాధనలు జరిపారు. మంత్ర దీక్ష తీసుకొనిన సాధకుడు మంత్రానుష్టానం చేస్తుండగా అమ్మవారు ఈ సాధకుడు ధనం కోసం అనుష్టానం చేస్తున్నాడేమో ఎందుకంటే ధనమూలమిదంజగత్ అని కదా అందుకోసం సాధకుడి అనుస్తనం వల్ల ప్రసన్నమైన అమ్మవారు సాధకుడికి అమితమైన ఐశ్వర్యాన్నిస్తుంది అనడానికి సంకేతంగా నిన్న అమ్మవారిని మహాలక్ష్మిగా అలంకరించారు. ఐశ్వర్యం కోసమే సాధకుడి అనుష్టానం అంటే సాధన అక్కడికి ఆగిపోతుంది. కానీ అమ్మ ఐశ్వర్యం, బీదరికం గత జన్మలో చేసుకున్న పాపపుణ్యాల ఫలితంగా వస్తుంది, పోతుంది ఇవి ఏవి శాశ్వతం కావు. నాకు ఇహలోకంలో నీపాదాల మీద అచంచలమైన భక్తి, దేహాంతంలో ముక్తి ప్రసాదించమ్మా అని సాధకుడు కోరుతాడు. ముక్తి అనేది నూరు కోట్ల జన్మల పుణ్యం ఉంటే గాని దొరకదు అని వివేకచూడామణిలో శంకరాచార్యులవారు తెలిపారు. మరి ముక్తి అనే పదం మిథ్యయేనా! అన్న శంక కలుగుతుంది. అమ్మవారిని ముద్దుస్వామి దీక్షితులు తమ కృతులలో దయాతీతమోక్షప్రదచతురే అని కీర్తించారు. దాయకు అతీతమైన ఒక మార్ధవమైన గుణంతో ఆ జగన్మాత భక్తులకు ముక్తి కూడా ప్రసాదిస్తుంది అని దీని అర్ధం. అంతేగాక పంచదాశీ, షోడశీ, మంత్ర దీక్షలు తీసుకున్న వారికి మారు జన్మ వుండదు అని శాస్త్రం చెబుతోంది. కాబట్టి దానికి సంకేతంగా ఆ మంత్రాలకు అధిష్టాన దేవతయైన రాజరాజేశ్వరీ (లలిత)గా అలంకరించడంలోని నేపథ్యం. ఈ రోజు అమ్మవారికి స్కందమాతా క్రమం బొధాయనమహర్షి ప్రోక్త నవరాత్ర కాల్పాన్ని అనుసరించి దుర్గమహా క్రమంలోనూ పూజారాధనలు జరిపారు. ఉదయం పల్లకి సేవ, సాయంకాలం శేషవాహన సేవ జరిపారు. పల్లకి సేవలో అమ్మవారిని దర్శించిన భక్తులకు సమస్త భోగాలు కలుగుతాయి. శేషవాహనంపై సేవింపబడిన అమ్మవారి యోగసిద్ధి కులుగుతుందని ప్రధాన అర్చకులు శ్రీ భద్రకాళి శేషు అయ్యగారు తెలిపారు. ఈ రోజు లలిత పంచమి పర్వదినం సందర్భంగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి దంపతులు ఆలయానికి విచ్చేసి అమ్మవారిని దర్శించుకొని శ్రీ లలితా మహాయాగ కార్యక్రమలో పాల్గొన్నారు. ఆలయానికివిచ్చేసిన ఎమ్మెల్యే దంపతులకు ఆలయ ధర్మకర్తలు శ్రీయుతులు తలుపునూరి వీరన్న, గాదె శ్రవణ్ కుమార్ రెడ్డి, ఓరుగంటి పూర్ణచందర్, బింగి సతీష్ మోతుకూరి మయూరి గాండ్ల స్రవంతి, తొగరు క్రాంతి, పాలడుగుల ఆంజనేయులు, జారతి వెంకటేశ్వర్లు, అనంతుల శ్రీనివాస్ మరియు ఆలయ కార్యనిర్వాహణాధికారి శ్రీమతి రామల సునీత, శ్రీ భద్రకాళి శేషులు ఘనంగా స్వాగతం పలికారు. పూజనంతరం మహదాశీర్వచనం జరిపి అమ్మవారి శేషవస్త్రాలు బహుకరించి ప్రసాదములు అందజేశారు.

ఈ రోజు కార్యక్రమాలకు వరంగల్ పశ్చిమ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు శ్రీ దాస్యం వినయ భాస్కర్ రేవతి దంపతులు, వాగ్దేవి విద్యా సంస్థల అధినేతలు శ్రీ చందుపట్ల దేవేందర్ రెడ్డి- వాణిదేవి, వాహిని దేవి దంపతులు, హైదరాబాద్ వాస్తవ్యులు శ్రీ కరణం ఫణి ప్రసాద్ కాంచన దంపతులు కామిశెట్టి ప్రకాష్ స్వాతి దంపతులు విష్ణు శ్రీ మర్రి ఐలయ్య దయాదేవి దంపతులు రోహిత్ అనంత్, నాగిలేటి యశ్వంత్- అపర్ణదెలిషా డాక్టర్ బి. వెంకటేశ్వర్లు-సునీత దంపతులు, డాక్టర్ బి.సనత్ కుమార్, కుమారి డాక్టర్ బి. వైష్ణవి మహా వెంకట నరసింహ సాల్వెంట్స్ ఆయిల్స్ ప్రైవేట్ లిమిటెడ్ అధినేతలు కుందూరు రవీందర్ రెడ్డి సుకన్య దంపతులు భరత్ రెడ్డిలు ఉభయ దాతలుగా వ్యవహరించారు. ఉబయ దాతలకు పూజానంతరం అమ్మవారి శేషవస్త్రములు బహుకరించి ప్రసాదములు అందజేశారు. ఉదయం నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాన్ని సైతం లెక్క





చేయకుండా భక్తులు వీరా సంఖ్యలో దేవాలయానికి పోటెత్తారు. ఈరోజు అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖులలో ఎమ్మెల్సీ శ్రీ పోచంపల్లి శ్రీనివాసరెడ్డి తదితరులు ఉన్నారు.

తదుపరి నవరాత్రులలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేద పారాయణం మరియు మాన్యుసూక్త సహస్రావర్తన పురస్సర మారుతి యాగం, శత చండీ యాగం, మహారుద్ర యాగం, గణేశ యాగం, సుదర్శన యాగం, సౌరయాగం, మహాలక్ష్మి యాగం, దశమహావిద్య యాగం, దుర్గా యాగం, సరస్వతి యాగములు దాతలచే నిర్వహింపబడుతున్నాయి. అనంతరం సాయంకాలం ఏర్పాటు చేసిన సంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఎంతో అలరించాయి. ఉదయం నుండి రాత్రి వరకు అమ్మవారి దర్శనానికి విచ్చేసిన భక్తులకు అశేష అన్నదానం భద్రకాళి సేవా సమితి వారి ఆధ్వర్యంలో నిర్వహించబడింది.

# వరంగల్ పోలీస్ కమిషనరేట్ లో 856 కిలోల గంజాయి దగ్ధం

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**



హైదరాబాద్‌లోని తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ డైరెక్టర్ ఆదేశాల మేరకు, డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలోవరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో 18 కేసుల్లో పోలీసులు స్వాధీనం చేసుకున్న సుమారు 3కోట్ల 63 లక్షల రూపాయల విలువ గల 726 కిలోల ఎ గంజాయిని హనుమకొండ జిల్లా, అంమవారిపేటలోని కాకతీయ మెడిక్లీన్ సర్వీసెస్ వద్ద దగ్ధం ఇన్సినరేషన్ పద్దతి చేశారు.

ఈ కార్యక్రమంలో డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఛైర్మన్ అంకిత్ కుమార్ సంక్వార్, ఐపీఎస్, డీసీపీ ఈస్ట్ జోన్, ఎన్.రవి, అదనపు డీసీపీ అడ్మిన్, శ్రీ పి.డేవిడ్ రాజు, ఏసీపీ సీసీఆర్‌బీ, వరంగల్ ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.



# ముదిగొండ పిహెచ్సీలో దంత వైద్య శిబిరంతో గ్రామ ప్రజలకు మేలు

**ముదిగొండ, నీలగిరి వార్త సెప్టెంబర్ 26:**

ముదిగొండ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన ప్రత్యేక దంత వైద్య శిబిరం గ్రామ ప్రజలకు మంచి సౌకర్యంగా మారింది. సాధారణంగా పట్టణాలకు వెళ్లి పరీక్షలు చేయించుకోవాల్సిన అవసరం లేకుండా డాక్టర్లు గ్రామానికే రావడంతో రోగులు ఆనందం వ్యక్తం చేశారు.నెలకొండపల్లి సిహెచ్సీకి చెందిన దంత నిపుణుడు డాక్టర్ అశోక్ కుమార్ రోగుల్ని పరీక్షించి మందులు ఇచ్చారు. దంత సమస్యలు, పళ్ల సంరక్షణపై సరళమైన సూచనలు ఇవ్వడంతో ప్రజలు ఉపశమనం పొందారు.గ్రామస్తులు మాట్లాడుతూ ఇలాంటి శిబిరాలు తరచుగా నిర్వహిస్తే తమకు ఎంతో ఉపయోగమని తెలిపారు. మేము బయటకు వెళ్లకుండా ఇక్కడే చికిత్స పొందగలిగాము. ఇది మాకు చాలా పెద్ద సౌకర్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిహెచ్సీ వైద్యురాలు డా. అరుణదేవి, హొామియో వైద్యాధికారి నస్రీన్ జహాన్, సిహెచ్ఓ మధుసూదనరావు, సిబ్బంది రోగుల సేవలో పాలుపంచుకున్నారు.వైద్యులు కూడా ప్రజల భాగస్వామ్యం పెరుగుతుండటంపై సంతోషం వ్యక్తం చేస్తూ, "ప్రతి ఒక్కరు దంత ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకుంటే భవిష్యత్తులో పెద్ద సమస్యలు రాకుండా కాపాడుకోవచ్చు" అని సూచించారు.



# జర్నలిస్టు సంఘం జాతీయ ఉపాధ్యక్షులుగా సీనియర్ జర్నలిస్ట్ రాజేందర్ నాథ్ ఎదగడం అభినందనీయం ఆర్య వైశ్య సంఘం ప్రతినిధులు

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి**

జర్నలిస్టు సంఘం జాతీయ ఉపాధ్యక్షులుగా సీనియర్ జర్నలిస్ట్ వి. రాజేందర్ నాథ్ ఎదగడం అభినందనీయమని ఎల్లారెడ్డి ఆర్య వైశ్య యువ సంఘం పట్టణ ప్రతినిధులు అన్నారు. శనివారం ఎల్లారెడ్డి కన్యకా పరమేశ్వరి ఆలయంలో దుర్గామాత నవరాత్రి ఉత్సవాల సందర్బంగా సినియర్ పాత్రికేయులు, ఎన్ యు జే (ఐ ) జాతీయ ఉపాధ్యక్షులుగ, తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్(టీ జే ఏ)రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఇటీవల ఎన్నికయ్యారు. రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను కలిసి జర్నలిస్టుల సమస్యలపై చర్చించడం, గ్రామీణ స్థాయి నుండి జాతీయ స్థాయికి ఎదిగి నందుకు రాజేందర్ నాథ్ ను ఆర్యవైశ్య యువ సంఘం ప్రతినిదులు అమ్మవారి పూజ అనంతరం, శాలువతో సత్కరించించారు. గ్రామీణ స్థాయి పాత్రికేయునిగా వృత్తిలో చేరి 41ఏళ్లుగా పత్రిక రంగంలో స్టేట్ బ్యూరో గా ఎదగడం, యూనియన్ పరంగా జాతీయ స్థాయికి ఎదగడం అభినందనీయం అని ప్రతినిధులు మాట్లాడుతూ...అన్నారు. దేవి నవరాత్రుల సందర్భంగా ఐదవ రోజు అమ్మవారి కి పలు కార్యక్రమాలు అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మండల ప్రధాన కార్యదర్శి ఓరా విట్టల్ గుప్తా, ట్రెజరర్ ఉప్పల సంతోష్ గుప్తా, వైశ్య యూత్ ప్రెసిడెంట్ సిద్ధి శ్రీధర్ గుప్తా, ముప్పిడి భైరవమూర్తి గుప్తా, బొందుగుల రాజేందర్ గుప్తా, ముత్యాల పార్థసారథి గుప్త , సీనియర్ వైశ్య సంఘం నాయకులు ఎర్ర శ్రీనివాస్ గుప్తా, రాచకొండ సందీప్ గుప్తా, తార్ల సాయి ప్రసాద్ గుప్తా,గోరంటి సాయినాథ్ గుప్తా, కొండ శైలేందర్ గుప్తా పలువురు యువ నాయకులు పాల్గొన్నారు.



# అంతర్ రాష్ట్ర దొంగల ముఠా సభ్యుల్లో ఇద్దరు అరెస్టు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**






జాతీయ రహదారి పక్కన ఉన్న ఇళ్ళు, ఆలయాలనే టార్గెట్ చేస్తూ చోరీలకు పాల్పడుతున్న ముగ్గురు అంతర్ రాష్ట్ర దొంగల ముఠా సభ్యుల్లో ఇద్దరిని అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర తెలిపారు. అరెస్టుకు సంబందించిన వివరాలను శుక్రవారం ఆయన మీడియాకు వివరించారు. భిక్కనూరు మండలం బస్వాపూర్ గ్రామంలో ఈ నెల 10 న పెద్దమ్మ గుడి హుండీలో నుంచి 5 వేలు, ఎల్లమ్మ గుడి, ముత్యాలమ్మ ఆలయాల తాళాలు పగులగొట్టి హుండీలలో గుర్తు తెలియని వ్యక్తులు వెయ్యి రూపాయల చొప్పున చోరీకి పాల్పడ్డారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు రెండు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి విచారణ ప్రారంభించారు. పోలీసుల విచారణలో ఆలయాల్లో ఏర్పాటు చేసిన సిసి కెమెరాలలో రికార్డయిన దృశ్యాల ద్వారా ఆటోలో వచ్చిన ముగ్గురు వ్యక్తులు చోరీకి పాల్పడినట్టు పోలీసులు గుర్తించారు. వారిని పట్టుకుని విచారించగా పలు చోరీల వివరాలు బయటకు వచ్చాయి. హైవేపై ఉన్న ఇళ్ళు, ఆలయాలను టార్గెట్ చేసుకుని తాళాలు పగులగొట్టి విలువైన వస్తువుల చోరీలకు పాల్పడుతున్నటు గుర్తించారు. గత నెల 19 న రామాయంపేట పోలీస్ స్టేషన్ పరిధిలో మల్లన్న గుడి, సదాశివనగర్ మండలంలో ఎల్లమ్మ గుడిలో, ఈ నెల 9 న రామాయంపేట పరిధిలోని అయ్యప్ప ఆలయంలో హుండీలోని నగదు, వెండి పూజ సామాగ్రి దొంగిలించారు. అదేరోజు భిక్కనూరు మండలం బస్వాపూర్ గ్రామంలో ఎల్లమ్మ, పెద్దమ్మ, ముత్యాలమ్మ ఆలయాల్లో హుండీలో నగదు, అమ్మవారి వెండి కళ్ళు చోరీ చేశారు. పక్కనే ఉన్న ఇంటిలో బంగారు ఆభరణాలు, నగదు దొంగిలించారు. బస్వాపూర్ గ్రామంలోని ఆలయాల్లో ఏర్పాటు చేసిన సిసి కెమెరాల ద్వారా సదాశివనగర్ మండలం తిర్మన్ పల్లి గ్రామానికి చెందిన గాంధారి సత్యం, మహారాష్ట్ర లాతూర్ జిల్లా అహ్మద్ నగర్ కు చెందిన సయ్యద్ సమీర్, మహారాష్ట్ర లాతూర్ కు చెందిన అహ్మద్ పఠాన్ లు చోరీలకు పాల్పడినట్టుగా పోలీసులు గుర్తించి ఇద్దరిని శుక్రవారం అరెస్ట్ చేశారు. అహ్మద్ పఠాన్ పరారీలో ఉన్నట్టు ఎస్పీ తెలిపారు. నిందితుల నుంచి 2 మొబైల్స్, ఒక ఆటో, 3 జతల అమ్మవారి వెండి కళ్ళు, తీర్థం చెంచా, ప్లేటు, వెండి దీపాలు, ఆటో కొనుగోలు చేసిన కాగితం, 5 వేలు నగదు స్వాధీనం చేసుకోవడం జరిగిందని, పరారీలో ఉన్న వ్యక్తిని పట్టుకోవడం కోసం ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసినట్టు ఎస్పీ వెల్లడించారు. ఈ విషయంగా ప్రజలందరూ కూడా తమ తమ ఇంట్లో, ఇంటి బయట సీసీ కెమెరాలను అమర్చుకుంటే ఇలాంటి సంఘటనలు జరిగినా సమయంలో పోలీసులకు సులభంగా పట్టుకునే అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ నర్సింహారెడ్డి, కామారెడ్డి సబ్ డివిజన్ ఏఎస్పీ చైతన్య రెడ్డి పాల్గొన్నారు.

# జనగామ గ్రామంలో కొనసాగుతున్న దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**



కామారెడ్డి జిల్లాలోని బిబిపేట మండలం జనగామ గ్రామంలో దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. అందులో భాగంగా దీక్ష తీసుకొనీ మాలధారణ చేసిన స్వాములు శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ శు క్రవారంసందర్భంగా గ్రామ మాజీ సర్పంచ్ మట్ట శ్రీనివాస్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుండి జనగామ గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త, విద్యాదాత అయినటువంటి తిమ్మయ్య గారి సుభాష్ రెడ్డి ఆధ్వర్యంలో జనగామ గ్రామంలో దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆయన సొంత ఖర్చులతో ప్రత్యేకంగా దుర్గామాత సెట్టింగ్ ఏర్పాటు చేసి ఈ పండుగను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జీవన్ రెడ్డి, నారాయణ రెడ్డి శేఖర్, రాజు, మద్దూరీ బాపురెడ్డి, డాకూరి ప్రవీణ్ కుమార్, శివరాత్రి రామచంద్రం, శివరాత్రి లక్ష్మీనారాయణ, మోకాళ్ళ హనుమంత రెడ్డి, శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# స్పెషల్ డ్రైవ్ ద్వారా 157 పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ల రికవరీ

**- బాధితులు జిల్లా పోలీసు కార్యాలయానికి వచ్చి పోగొట్టుకున్న మొబైల్ పొందవచ్చు - జిల్లా ఎస్పి యం. రాజేష్ చంద్ర వెల్లడి**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**






సెల్ ఫోన్ పోయిన, చోరీకి గురైన ఆందోళన చెందవద్దని సీఈఐఆర్ ద్వారా తిరిగి పొందవచ్చని జిల్లా ఎస్పీ అన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో పోగొట్టుకున్న, చోరికి గురైన 157 మొబైల్ ఫోన్లను ( సుమారు 25 లక్షల విలువగల) స్వాధీనం చేసుకొని బాధితులకు అప్పగించడం జరుగుతుంది అని తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, పోయిన సెల్ ఫోన్ పట్ల అశ్రద్ధ చేస్తే ఇది వ్యక్తిగత, సామాజిక భద్రతకు భంగం కలుగుతుందన్నారు. మొబైల్ పోయిన లేదా చోరీకి గురైన వెంటనే సంబంధిత పోలీసు స్టేషన్ కు వెళ్ళి దరఖాస్తు ఇవ్వాలి మరియు సిమ్ కార్డ్ బ్లాక్ చేసి అదే నంబరు గల కొత్త సిమ్ తీసుకోవాలి. తద్వారా పోయిన మొబైల్ ఫోన్ల ఐ ఎం ఈ ఐ వివరాలు సీఈఐఆర్ వెబ్సైట్ లో బ్లాక్ చేయడం వలన పోగొట్టుకున్న మొబైల్ సులబంగా దొరికే అవకాశం ఉన్నది. జిల్లా పోలీసు కార్యాలయములో పోయిన సెల్ ఫోన్ల రికవరీ కోసం ఇన్స్పెక్టర్ స్థాయి అధికారి ఆధ్వర్యంలో ఒక ఆర్ఎస్ఐ (బాలరాజు), 06 మంది కానిస్టేబుల్స్ తో ప్రత్యేక టీం ఏర్పాటు చేయడం జరగిందని అన్నారు. గత (7) రోజులలో ఈ టీం అధికారులు 157 ఫోన్ లను రికవరీ చేయడం మరియు ఇప్పటి వరకు ఈ టీం అధికారులు 938 ఫోన్ లను రికవరీ చేయడం జరిగింది. సీఈఐఆర్ పోర్టల్ ప్రారంభం నుండి ఇప్పటి వరకు 3862 ఫోన్ లను రికవరీ చేయడం మరియు బాధితులకు అందజెయడం జరిగింది.

ఈ సందర్భంగా 157మొబైల్ ఫోన్ల రికవరీ చేయడంలో ప్రతిభ కనబరిచిన టీం సబ్యులు అందరినీ జిల్లా ఎస్పీ అభినందించడం జరిగింది. ఇప్పటి వరకు రికవరీ చేసిన ఫోన్ల వివరాలను బాధితులకు తెలిజేయడం జరుగుతుంది. వారు జిల్లా పోలీసు కార్యాలయానికి వచ్చి ఆర్ఎస్ఐ బాలరాజ్ ని సంప్రదించి (8712686114) ఫోన్ కు సంభంధించిన వివరాలు చూపించి తీసుకొనగలరు.

# బిఆర్ఎస్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

చాకలి ఐలమ్మ (చిట్యాల ఐలమ్మ) జయంతి సందర్భంగా గంప గోవర్ధన్ ( మాజీ ఎమ్మెల్యే అసెంబ్లీ ఇంచార్జి) ఆదేశాల మేరకు ఉదయం 11 గంటలకు బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో వారి జయంతి వేడుకలు ఘనంగా జరిపినారు. ఈ సందర్భంగా ఎం.కె ముజీబ్ ఉద్దీన్ బిఆర్ఎస్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు, ప్రభాకర్ రెడ్డి పట్టణ బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు మాట్లాడుతూ, చాకలి ఐలమ్మ తెలంగాణ రైతు సాయుధ పోరాటంలో చురుకుగా పాల్గొని లక్షలాది దొరల భూములను పేదలకు పంచి పెట్టిన యోధురాలు చాకలి ఐలమ్మ అలాగే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు ఆయన తర్వాత కెసిఆర్ ముఖ్యమంత్రి అయిన తర్వాత చాకలి ఐలమ్మ జయంతి మరియు వర్ధంతి వేడుకలను అధికారికంగా ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో అర్కల ప్రభాకర్ యాదవ్ (మాజీ కౌన్సిలర్ బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు), భూమ్ రెడ్డి సీనియర్ నేత మాజీ కౌన్సిలర్, నజీరుద్దీన్ మాజీ కౌన్సిలర్, బలవంతరావు అధికార ప్రతినిధి,జగదీష్ యాదవ్,గైని శ్రీనివాస్ అధికార ప్రతినిధి,మసూల లక్ష్మీ నారాయణ మాజీ కౌన్సిలర్,కంబాల రవి మాజీ కౌన్సిలర్ బాలరాజు, లింగం యాదవ్, జెర్సీ నర్సింలు,నరేష్ రెడ్డి భూమయ్య లు పాల్గొన్నారు.



# రాజన్న ఆలయంలో యాదాద్రి భువనగిరి జిల్లా ఐవీఎఫ్ ఆధ్వర్యంలో చీరల పంపిణి

**ఐవీఎఫ్ రాష్ట్ర ధార్మిక పరిషత్ చైర్మన్ డాక్టర్ వంగపల్లి అంజయ్య**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఐవీఎఫ్ ఆధ్వర్యంలో శ్రీపార్వతి రాజరాజేశ్వర స్వామి ఆలయం వేములవాడ రాజన్న సిరిసిల్ల జిల్లా ఆలయంలో శుక్రవారం రోజున అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఐవీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ సూచన మేరకు రాష్ట్ర ధార్మిక పరిషత్ చైర్మన్ డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి రాజన్న ఆలయం లో నిరుపేదలకు చీరల పంపిణి కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమం లో రాజన్న సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు మురంశెట్టి శ్రీనివాస్ నాగరాణి నలబెల్లి రాజన్న దేవాలయ వ్యవస్థాపకులు తాటిపల్లి రవీందర్ గుప్తా భువనగిరి ఐవీఎఫ్ జిల్లా వాణిజ్య శాఖ అధ్యక్షులు కూకటపు చంద్రశేఖర్ గుప్తా రాష్ట్ర ధార్మిక పరిషత్ చైర్మన్ డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి యాదాద్రి భువనగిరి జిల్లా రాజకీయ విభాగ చైర్మన్ లెంకలపల్లి శ్రీనివాస్ గుప్తా ఐవీఎఫ్ భువనగిరి పట్టణ అధ్యక్షులు చీకటమల్ల రాములు కార్యదర్శి బిజ్జాల శ్రీనివాస్ వాసవి క్లబ్ భువనగిరి జోన్ చైర్మన్ ఆకుల రమేష్ గుప్తా భువనగిరి పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు సాల్వేరు ఉపేందర్ కొలిపాక కృష్ణ వేములవాడ పట్టణ అన్న పూర్ణ సత్రం వ్యవస్థాపక అధ్యక్షులు తాటికొండ పవన్ నిరుపేద మహిళలు ఆలయ పరిధిలో మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**



జిల్లా పోలీస్ కార్యాలయంలో తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

చిట్యాల చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా, జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర మాట్లాడుతూ,"చాకలి ఐలమ్మ తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, సబ్బండ వర్గాల ఆత్మగౌరవ ప్రతీక. ఆమె బానిసత్వాన్ని బద్దలుకొట్టి సమాజానికి చైతన్యం అందించిన వీరనారి" అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ కె. నరసింహారెడ్డి, ఆర్.ఐ. లు నవీన్, కృష్ణ, పోలీస్ కార్యాలయ సిబ్బంది, పోలీసులు పాల్గొన్నారు.




# ఫెయిల్యూర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**రేవంత్ రెడ్డి పై మండిపడ్డ మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్..**

కామారెడ్డి జిల్లా పాల్వంచ మండల %దీ=ా% పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ హాజరై మాట్లాడుతూ ఫెయిల్యూర్ముఖ్యమంత్రిగా రేవంత్ రెడి చరిత్రలో మిగిలిపోతారానిఅన్నారు.ఎన్నికలకు ముందుకాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి 420 హామీలు ఇచ్చి మాట మార్చారనీ అన్నారు రైతులకు, ప్రజలకు, విద్యార్థులకు, మహిళకు, %ాజ, ా, దీజ%, మైనార్టీ లకు మోసం చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీ, ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి కి దక్కిందనీ అన్నారు ఎన్నికల ముందు ఉంచిన హామీలను అమలు కోసం %దీ=ా% పార్టీ అధినేత %ఖజ=% నాయకత్వంలో ప్రజల పక్షాన పోరాటం చేసి, అండగా ఉంటామని అన్నారు పార్టీ విడిచి పోయిన పార్టీ కి ద్రోహం చేసిన వారిని పక్కా చుక్కలు చూపిస్తాం అని హెచ్చరించారు లిఈ కార్యక్రమలో %దీ=ా% పార్టీ జిల్లా అధ్యక్షుడు %వీఖ% ముజ్జిఉద్దిన్ %గ్రాజ% మినుకురి రాంరెడ్డి మచారెడ్డి మండల అధ్యక్షుడు బాలచంద్రం ప్రధాన కార్యదర్శి రాజా గౌడ్, పాల్వంచ మండలం అన్ని గ్రామాల ప్రజా ప్రతినిధులు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు





# భారతీయ జనతా పార్టీ ఓబిసి మోర్చా ఆధ్వర్యంలో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

**చాకలి ఐలమ్మ నేటి తరం మహిళలు ఆదర్శంగా తీసుకోవాలి**

**అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన చాకలి ఐలమ్మ 131వ జయంతి వేడుకలకు ముఖ్యఅతిథిగా అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ హాజరయ్యారు.ఈ సందర్బంగా బిజెపి ఓబీసీ మోర్చా నాయకులతో కలిసి వినాయక్ నగర్ విగ్రహాల పార్క్ వద్ద ఉన్న ఐలమ్మ విగ్రహానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు.

అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ,నిజాం నిరంకుశ పాలనలో దొరలు, భూస్వాములు, పెత్తందారులు బడుగు, బలహీన వర్గాల ప్రజలను వెట్టిచాకిరీ చేపిస్తు బానిసలుగా చూస్తున్న రోజుల్లో చాకలి ఐలమ్మ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీ విముక్తి కోసం దున్నేవాడిదే భూమి అంటు నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా విస్నూర్ దేశ్ ముఖ్ ను ఎదిరించిన తెలంగాణ వీర వనిత సాకాలి ఐలమ్మ అని అన్నారు. రాణి రుద్రమ్మ పౌరుషన్ని పాలు పంచుకున్న ఓరుగల్లు ముద్దు బిడ్డ సాకాలి ఐలమ్మ ఆనాడు ఆమె పండించిన పంటను దొర గుండాలు అక్రమంగా తీసుకెళ్తుంటే ఎదురు తిరిగి గుండాలను తరిమి కొట్టిన ఆమె విజయం తెలంగాణలో భూ పోరాటానికి నాంది పలికెల చేసిందన్నారు. సాకాలి ఐలమ్మ స్ఫూర్తి నేటి మహిళా లోకానికి ఆదర్శం అని ఆడది అంటే అభల కాదు ఆది పరశక్తి అని రుజువు చేసిన దీర మహిళా సాకాలి ఐలమ్మ అన్నారు. ఆడవాళ్లు అంటే వంటింటి కుందేళ్లు అనుకునే సమాజంలో బిజెపి కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోదీ మహిళా రిజర్వేషన్ బిల్ తెచ్చి యావత్ మహిళా లోకాన్ని అన్ని రంగాలలో ముందుకు తీసుకుపోయే లక్ష్యంతో బిజెపి పనిచేస్తుందని అన్నారు. ఆపరేషన్ సిందూర్ లో ఇద్దరే మహిళలు ఖురేషి, వ్యోమిక ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేసి భారతీయ మహిళా నారీ శక్తి అంటే ఏంటో ప్రపంచానికి నిరూపించారని అన్నారు. నేటి తరం మహిళలు చాకలి ఐలమ్మ, రాణి రుద్రమ్మ, ఝాన్సీ లక్ష్మి భాయ్ లాంటి వీర వనితల పోరాట స్ఫూర్తితో వారిని ఆదర్శంగా తీసుకొని ఉన్నత శిఖరాలను అవరోదించాలని సూచించారు. కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు స్వామి యాదవ్, గిరి బాబు, నాగరాజు, బుస్సాపూర్ శంకర్ బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా నివాళులర్పించిన వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య - చాకలి ఐలమ్మ స్ఫూర్తి ప్రదాత

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

తెలంగాణ ధీర వనిత, మహిళా లోకానికి స్ఫూర్తినిచ్చిన చాకలి ఐలమ్మ 130వ జయంతి సందర్భంగా హంటర్ రోడ్, న్యూ శాయంపేటలోని చాకలి ఐలమ్మ విగ్రహానికి స్థానిక శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి తో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ, చాకలి ఐలమ్మ పోరాట యోధురాలని ఆమె ఎంతో మందికి స్ఫూర్తినిచ్చారని అన్నారు. తెలంగాణ తెగువను, పోరాట పటిమను ప్రపంచానికి చాటిచెప్పిన చాకలి ఐలమ్మను స్మరించుకుందామన్నారు. వారు చూపిన బాటలో నడుస్తూ తెలంగాణ మహిళలను శక్తిమంతులుగా చేయడానికి తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం కతనిశ్చయంతో ఉందన్నారు.

అనంతరం మాచిదేవ ట్రస్ట్ భవన్ ను ఎంపీ డాక్టర్ కడియం కావ్య ప్రారంభించారు. అక్కడ ఏర్పాటుచేసిన చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా వీరనారి చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని పలువురు గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, జిడబ్ల్యూఎంసీ కమీషనర్ చాహత్ బాజ్ పాయ్, హనుమకొండ, వరంగల్ జిల్లాల అదనపు కలెక్టర్లు వెంకటరెడ్డి, సంధ్యారాణి, హనుమకొండ, వరంగల్ ఆర్డిఓలు రాథోడ్ రమేష్, సత్యపాల్ రెడ్డి, ఇతర అధికారులతో పాటు ప్రజా ప్రతినిధులు, కుల సంఘాల నాయకులు పాల్గొని పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.



## రేషన్ డీలర్లు అందరూ ఐక్యంగా ఉండాలి

ఎలాంటి వర్గాలు లేకుండా పని చేసుకోవాలి

ఈనెల 28న వరంగల్ మండల రేషన్ డీలర్ల ఎన్నికలు

రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు మోహన్ నాయక్

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ మండలంలోని రేషన్ డీలర్లు అందరూ ఐక్యంగా ఉండాలని వరంగల్ జిల్లా రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు ధారావత్ మోహన్ నాయక్ అన్నారు.ఈ మేరకు శుక్రవారం వరంగల్ కొత్తవాడలోని ఇన్నర్ వీల్ క్లబ్లో వరంగల్ మండల రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం సర్వసభ్య సమావేశం అడ హక్ కమిటీ బాధ్యులు గజ్జి గోవర్ధన్, గోపాల్ రావు, కొమురయ్య అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశానికి కిల వరంగల్ మండల రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులు భారతి రామచందర్, ప్రధాన కార్యదర్శి మంద మహేందర్ సంగం సంఘం మండల అధ్యక్షులు ఉమేందర్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ దామోదర్,,కుమారి యాదవ్ హాజరయ్యారు.అదేవిధంగా మండలంలోని సుమారు 60 మంది రేషన్ డీలర్లు హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మోహన్ నాయక్ మాట్లాడుతూ రేషన్ డీలర్లు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళుతున్నట్లు చెప్పారు.రాష్ట్ర కమిటీ ఏపీలో ఇచ్చినా కూడా దానికి సహకరిస్తామని చెప్పారు.సమస్యల పరిష్కారానికి అవసరమైతే రేషన్ షాపులు బంద్ చేసి పోరాటానికి దిగనున్నట్లు అన్నారు.రేషన్ డీలర్లకు ఐదు నెలల నుంచి కమిషన్ ఇవ్వకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నారని కమిషన్ సాధించే విధంగా రాష్ట్ర కమిటీ ఏ పిలుపు ఇచ్చినా కూడా సిద్ధంగా ఉన్నట్లు జిల్లా అధ్యక్షులు మోహన్ నాయక్ వివరించారు. ఈనెల 28న ఆదివారం ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ సమావేశంలో రేషన్ డీలర్లు బండి లక్ష్మణ్, బసవరాజుసాంబయ్య ,లక్కర్సు రాజు, కుసుమ రాజేందర్ ఎండి షబీర్ పుల్ల కుమార్ కంది యాదగిరి సాగర్ సురేష్ ఎండి ఇంతియాజ్ దేవరాజ్ సూరం రవీందర్ రాజ్ కుమార్, బసవరాజు రమేష్, డెక్క నరసయ్య ఎన్ కుమారస్వామి రాచర్ల భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.




## వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ చౌక్ లో ఉన్నటువంటి చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలవేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి మార్కెట్ వైస్ చైర్మన్ కనికరపూ రాకేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వస్తాది కృష్ణ నాయకులుయు సంఘ స్వామి యాదవ్, అబ్దుల్ రజాక్, మైలారం రాము మర్రిపల్లి రాజు కొక్కుల రాజు రాజేశం నరేష్ తదితరులు ఉన్నారు.



## వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఘనంగా వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. పరిపాలన విభాగం భవన సముదాయంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి పరిపాలన అదనపు డీసీపీ రవి ముఖ్య అతిధి హాజరై చాకలి ఐలమ్మ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. చాకలి ఐలమ్మ కు నివాళులు అర్పించిన వారిలో అదనపు డీసీపీ సురేష్ కుమార్, శ్రీనివాస్, ఏ. ఓ సంపత్, ఏసీపీ లు అంతయ్య, జాన్ నర్సింహులతో పాటు ఆర్. ఐలు ఇన్స్ స్పెక్టర్లు ఇతర పోలీస్ సిబ్బంది వున్నారు.



## పేద విద్యార్థినికి చేయూతనిచ్చిన సామాజిక కార్యకర్త

ఎంబీబీఎస్ సీట్ సాధించిన సంధ్యారాణిని సన్మానించిన లతీఫ్

వైరా నీలగిరి వార్త సెప్టెంబర్ 26:

తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన గొడ్ల సంధ్యారాణి ఎంబిబిఎస్ సీటు సాధించింది. ఈ సందర్భంగా వైరా మండలం కేజీ సిరిపురం గ్రామానికి చెందిన సామాజిక సేవకులు షేక్.లతీఫ్ శుక్రవారం ఆమెను శాలువాలతో సన్మానించి సత్కరించారు. కొంత నగదు ఆర్థిక సహాయాన్ని అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేద కుటుంబంలో పుట్టి ఎంబిబిఎస్ సీట్ సాధించటం అభినందనీయమని అన్నారు. పేద కుటుంబానికి చెందిన ప్రతి ఒక్కరూ చదువులో రాణిస్తే బంగారు భవిష్యత్తు ఉంటుందని పేర్కొన్నారు. చదువు విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా శ్రద్ధ వహించి పేద వర్గాలు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. సంధ్యారాణి వైద్య విద్యను పూర్తి చేసి పేదలకు సహాయపడే విధంగా భవిష్యత్ కార్యక్రమాన్ని రూపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిరిపురం గ్రామ పెద్దలు మోరంపూడి మోహన్ రావు, సంధ్యారాణి తల్లిదండ్రులు బాబు, వసంత, తదితరులు పాల్గొన్నారు.



## ఐదవ రోజు శ్రీ మహాలక్ష్మి దేవి అవతారములో దర్శనం

అమ్మవారి వద్ద కుంకుమ పూజ కార్యక్రమం నిర్వహించారు

భారీగా తరలివచ్చిన మహిళలు

భక్తులతో సందడిగా అమ్మవారి దేవాలయం

ఉమ్మడి జిల్లా ప్రతినిధి నీలగిరి వార్త

అస్మత్ గురువరేణ్యులు వే.మూ,బ్ర.శ్రీ గంగవరం విజయాంజనేయ శర్మ గురుదంపతుల ఆశీస్సులతో.తెలంగాణ కాణిపాక వరసిద్ధి వినాయకుడిగా భక్తులందరిచేత కొలువబడుతున్న కామారెడ్డి పట్టణము పశ్చిమ హౌసింగ్ బోర్డ్ కాలనీ(శివపురము)లో గల శ్రీ సంకష్టహర మహాగణపతి క్షేత్రములో కొలువుదీరిన అమ్మలగన్నమాయమ్మ ముగురమ్మల మూలపుటమ్మ శ్రీ మహాకాళీ శ్రీ మహాలక్ష్మీ స్వరూపిణీ శ్రీ భవానీ (భువనేశ్వరి) అమ్మవారి శరన్నవరాత్ర ఉత్సవములను పురస్కరించుకొని ఈ రోజు భవానీ అమ్మవారు శ్రీ మహాలక్ష్మి స్వరూపములో అలంకృతురాలై కూష్మాండా మహాదేవిగా పూజలందుకొని భక్తులను అనుగ్రహిస్తున్న జగన్మాతను దర్శించి అనుగ్రహాశీస్సులు పొందారు. మహిళలు కుంకుమ పూజ కార్యక్రమంనిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదని స్వీకరించగలరు. భక్తులతో దేవాలయం సందడిగా మారింది.యజ్ఞం సంపత్కుమార శర్మ(ప్రధానార్చకులు)ఆలయ కమిటి :.సుతారి అంజయ్య (అధ్యక్షులు) బొంబోతుల రవీందర్ గౌడ్ (ప్రధాన కార్యదర్శి)బెల్దె విశ్వనాథం (కోశాధికారి)కార్యవర్గ సభ్యులుశ్రీ సంకష్టహర మహాగణపతి క్షేత్రము, పశ్చిమ హౌసింగ్ బోర్డ్ కాలనీ(శివపురము),మరియు పశ్చిమ హౌసింగ్ బోర్డ్ కాలనీవాసులు కామారెడ్డి పట్టణ భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.





## దుర్గా దేవి నవరాత్రుల మండపంలో ప్రత్యేక నిర్వహించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, మేయర్ గుండు సుధారాణి

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

హన్మకొండ లోని ప్రసిద్ధ రుద్రేశ్వర ఆలయంవెయ్యి స్తంభాల గుడిలో దుర్గా దేవి నవత్రోత్సవాల సందర్భం గా ఏర్పాటు చేసిన అమ్మవారి మండపం లో శుక్రవారం లలిత మహా త్రిపుర సుందరి అలంకరణ లో దర్శనం లో గల అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన నగర మేయర్ గుండు సుధారాణిలి వరంగల్ (పశ్చిమ) శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి నీలిమ దంపతులు.ఈ సందర్భం గా ఆలయానికి చేరుకున్న మేయర్ ఎమ్మెల్యే దంపతులకు అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. పూజ కార్యక్రమ అనంతరం అర్చకులు అమ్మవారి తీర్థ ప్రసాదాలతో పాటు వస్త్రాలు అందజేశారు.



## పనుల్లో నాణ్యత పాటిస్తేనే బిల్లుల చెల్లింపు

బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్

24,25,28,34,35,36 డివిజన్ లలో అభివృద్ధి పనుల పరిశీలన

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటిస్తేనే బిల్లుల చెల్లింపు జరుగుతుందని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయి అధికారులను ఆదేశించారు.శుక్రవారం గ్రేటర్ నగర పరిధిలోని పలు ప్రాంతాలలో అభివృద్ధి పనులు పూర్తయిన నేపథ్యంలో వాటికి బిల్లుల చెల్లింపుల కోసం కమిషనర్ క్షేత్రస్థాయిలో పర్యటించి నాణ్యత ప్రమాణాలను పరిశీలించారు. ఈ సందర్భం గా కమిషనర్ గ్రేటర్ వరంగల్ పరిధిలోని 24 వ డివిజన్ లో,వార్త ఆఫీస్ వద్ద, 25వ డి మార్ట్ ప్రాంతాల్లో , 28 వ డివిజన్ సంతోషిమాతా గుడి వద్ద, 34వ ,35వ డివిజన్ శివనగర్, 36 డివిజన్ చింతల్ తదితర ప్రాంతాల్లో పర్యటించి డ్రైన్ లు, రోడ్ల నిర్మిత సంబంధ పనుల ప్రమాణాలను ఎం బి బుక్ ల ప్రామాణికం గా కొలతలు పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో డీఈ సంతోష్ బాబు, ఏఈ హాబీబుద్దిన్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ వేగులమ్మ తల్లి శరన్నవరాత్రి ఉత్సవాలు

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి



అన్నదేవరపేట గ్రామ దేవత శ్రీ వేగులమ్మ తల్లి ఆలయం వద్ద శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతోప్రారంభమయ్యాయి. ఆలయ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక అలంకరణలు చేసి కుంకుమ పూజలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు పప్పొప్పుల సూర్యనారాయణ కమిటీ యువకులు కలిసి ?4 లక్షల వ్యయంతో మహాలక్ష్మీదేవి అవతారాన్ని భక్తి వైభవంగా నిర్వహించారు. గ్రామ చుట్టుపక్కల ఉన్న భక్తులందరూ వచ్చి అమ్మవారిని దర్శనం చేసుకున్నారు.

## మహాలక్ష్మి అవతారంలో కనకదుర్గ భవానీలకు నిత్య అన్నదానాలు

చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి



చోడవరం పాత బస్టాండ్ లో మోటార్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో వేంచేసిన శ్రీ కనకదుర్గాదేవి ఆలయంలో దసరా నవరాత్రి మహెూత్సవాల సందర్భంగా అయిదవ రోజైన శుక్రవారం మహాలక్ష్మి అవతారంలో అమ్మవారు దర్శనమిచ్చారు. రెండు లక్షల 67 వేల రూపాయల కరెన్సీ నోట్లతో అమ్మవారిని అలంకరణ చేసి, వేకువజాము నుండి శ్రీ సూక్త సహిత సహస్ర కుంకుమార్చన, పంచామృత అభిషేకములు, హెూమం నిర్వహించినట్లు ఆలయ అర్చకులు శివకుమార్ శర్మ తెలియజేశారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు మోటార్ వర్కర్స్ యూనియన్ ఉత్సవ కమిటీ తెలిపారు. మండలంలో దాముశాపల్లి, మైచర్లపాలెం, లక్ష్మీపురం, వెంకన్నపాలెం తదితర గ్రామాల్లో దుర్గా శరన్నవరాత్రుల్లో నిత్యం శ్రీ సూక్త విధానంలో భవాని భక్తులచే సామూహిక కుంకుమ పూజలు, నిత్య అన్నదానం నిర్వహిస్తున్నట్లు గ్రామ సర్పంచ్ బలిరెడ్డి వసుంధర నాగేశ్వరరావు తెలిపారు.

# వమ్మలిలో ఉరితాళ్ళతో ఆందోళన

**వి మాడుగుల/ చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**

వి.మాడుగుల వమ్మలి, జగన్నాదపురం, కృష్ణాపురం, రావికమతం మండలం కొమిరి గ్రామాల్లో 6 వ విడత భూ పంపిణీలో ఉరలోవ కొండ చుట్టూ 450 మందికి పట్టాలు ఇచ్చిన భూములకు సర్వేనెంబర్లు సరి చేసి వెంటనే వెబ్ ల్యాండ్ లో నమోదు చేయాలని కోరుతూ శుక్రవారం వమ్మలి అంబేద్కర్ విగ్రహం వద్ద బాధిత రైతులు ఉరి తాళ్ళు వేసుకొని పెద్ద ఎత్తున ఆందోళన చేసారు. వీరికి మద్దతుగా వ్యసాయ కార్మిసంఘం రాష్ట్ర ఉపాద్యాక్షులు డి వెంకన్న, జిల్లా ఉపాద్యాక్షులు కార్లే భవాని, గిరిజన సంఘం ఐదవ షేద్యూల్డ్ సాధన కమిటీ జిల్లా కార్యదర్శి ఇరట.నరసింహమూర్తి మాట్లాడుతూ 2016 - 2017లో 6 వ విడత భూపంపిణీలో ఉరవ కొండ చుట్టు వందలాది మంది పెదలకు గిరిజనులకు ధళితులకు నాటి ప్రభుత్వం పట్టాలు మంజూరు చేసిందని తెలిపారు. పట్టాలు ఇచ్చిన సర్వే నెంబర్లు గల ఏ భూములు వెబ్ ల్యాండ్ లో నమోదు అవ్వ లేదన్నారు, పట్టాలు ఇచ్చిన సర్వే నెంబర్లు కు పేదలు సాగులో ఉన్న సర్వే నెంబర్లుగల భూములకు సంభంధం లెదని తెలిపారు. దీని వలన పట్టాదార్లు అందరు తీవ్ర ఆందోళన చేందుతున్నారని తెలిపారు,రెవెన్యూ అధికారులు చేసిన తప్పిదాలు వలన పేదలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో పాటు ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలు,స్కీములు అమలు కావడం లేదన్నారు. 2016 వ సంవత్సరం నుండి అనేక పర్యాయాలు వి మాడుగులం తహశీల్దార్ కు జిల్లా కలెక్టర్ కు గ్రామాల్లో జరిగిన రైవెన్యూ సదస్సుల లోను అనేక సార్లు ధరఖాస్తులు పెట్టుకు న్నారని తెలిపారు, దీంతో జిల్లా కలెక్టర్ అమరావతి సిసిఎల్ కు.సమస్య పరిష్కారం కోసం వ్రాయడం జరిందన్నారు.ఆగస్టు 11న వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు తో పాటు ఈగ్రామాలకు చేందిన పేదలు విజయవాడలో సి సి ఎల్ ఎ కలిసి వినతిపత్రం ఇచ్చి సమస్య ను వివరించడం జరిగిందని అయిప్పటికీ అతిగతి లెదన్నారు. ప్రస్తుతం అసెంబ్లీ సమావేశాల్లో చర్చించాలని జిల్లా కలెక్టర్



వెంటనే జోక్యం చేసుకోక పోతే ఉరి తాళ్ళె శరణ్యమనీ పేర్కొన్నారు ఇప్పటికైనా, వెంటనే సర్వే నెంబర్లు సరి చేసి వెబ్ లెండ్ లో వెంటనే నమోదు చేయాలని ఇప్పటికె సాగులో ఉండి పట్టాలు ఇవ్వని వారి అందరికీ పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేసారు. ఇప్పటికే పట్టాలు ఇచ్చిన పేదలు అందరు ఈ భూములు తప్ప మరి ఏ ఇతర భూములు లేవని తెలిపారు ఈభూముల పై అదార పడ్డ పేదలు అందరు ఇప్పటికే గత నాలబై సంవత్సరాలుగ సాగులో ఉన్నారని తెలిపారు ఈభూముల్లో జీడీ మామిడి ఇతర పంటలు పండించు కుంటు జీవ నోపాధి పోందుతున్నారని తెలిపారు,ఇప్పకైనా సిసిఎల్ స్పందించి వెంటనే పేదలకు ఇచ్చిన భూములు అన్ని సర్వే నెంబర్లు సరిచేసి వెబ్ లెండ్ లో నమోదు చెయ్యాలని వారు డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఇలక,అచ్చియ్యమ్మ, తట్ట, వెంకటలక్ష్మి, తాటికోండ, చిననాగరాజు, రాచర్ల,సూరిబాబు, పైలా, అప్పలనర్సమ్మ, జోన్నపల్లి,కోండమ్మ,రైతులు పాల్గొన్నారు.

## కేసు నమోదు చేసిన ఆరు గంటల్లోనే బాలిక అప్పగింత

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**

బాలిక తప్పిపోయిన సంఘటనపై ఫిర్యాదు అందిన 6 గంటల్లోనే తల్లిదండ్రులకు బాలికను అప్పగించి తమ నిబద్ధతను చాటుకున్నారు చోడవరం పోలీసులు. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలానికి చెందిన పి వి టి జి ఆదివాసి మైనర్ బాలిక చోడవరం ఎస్ టి హాస్టల్ లో ఉంటూ చోడవరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం విద్యాభ్యాసం చేస్తుంది. ఈనెల 25 ఉదయం తండ్రికి ఫోన్ చేసి వచ్చి తనను గ్రామానికి తీసుకెళ్లాలని కోరగా తండ్రి సుమారు 12 గంటల సమయంలో చోడవరం వసతి గృహానికి చేరుకున్నారు, వసతి గృహంలో విద్యార్థిని లేకపోవడంతో కళాశాలకు వెళ్లి విచారించగా కళాశాలకు సైతం రాలేదని అధ్యాపకులు తెలపడంతో విద్యార్థిని తండ్రి తెలిసిన వారందరినీ అడిగి కనిపించకపోవడంతో 26వ తేదీన చోడవరం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదును పరిశీలించిన సీఐ అప్పలరాజు తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేయడంతో ఎస్సై నాగ కార్తీక్ కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించి బాలికను చాకచక్యంగా పట్టుకొని బాలిక తల్లి దండ్రులుకు అప్పగించారు. ఫిర్యాదు చేసిన వెంటనే స్పందించి బాలికను తల్లిదండ్రులకు అప్పగించడంపై చోడవరం పోలీసుల విధి నిర్వహణపై పలువురు అభినందన వర్షం కురిపిస్తున్నారు.



## పీజీ ఆర్ ఎస్ పై కలెక్టర్ తక్షణమే చర్య తీసుకోవాలి

### కొమిరా సచివాలయం వద్ద గిరిజనుల ధర్నా

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**

మాడుగుల,చోడవరం నియోజకవర్గ పరిధిలో ఉర్లోవ రెవెన్యూ పరిధిలో 3109.58 ఎకరాలు ఉండగా. 350 మందికి450ఎకరాలు భూమిని ప్రభుత్వం డి పట్టా భూములు ఇచ్చారు. ఈ భూమిలో జీడి మామిడి తోటలపై ఆధారపడి జీవిస్తున్నారు. మరో 10 మైనింగ్ కంపెనీలకు150 ఎకరాలకు గ్రానైట్ క్వారీలకు అనుమతులు ఇచ్చారు. 350 కుటుంబాలకు. గిరిజనులు దళితులు ఇతర పేదలు. పట్టాలు ఉన్న వెబ్ లాండ్ రికార్డులో నమోదు కాలేదు. వీరికి బ్యాంకు రుణాలు. అన్నదాత సుఖీభవ. ఎరువులు విత్తనాలు. బ్యాంకు రుణాలు. వంటివి ఇవ్వడం లేదు. దీంతో రెవెన్యూ వెబ్లాండ్ రికార్డు లేకపోవడం వల్ల. దీంతో జీడి మామిడి తోటలో ఆధారపడి బతకడమే తప్ప.జీ డి తోటలో పెట్టుబడి పెట్టాలంటే ప్రైవేటు షావుకారుల వల్ల అధిక వడ్డీ డబ్బులు తెచ్చుకొని పెట్టుకొని. తీవ్రంగా నష్టపోతున్నామన్నారు. ఈ విషయంపై 2023 లో అనకాపల్లి జిల్లా కలెక్టర్ రావికమతం.వి మాడుగుల మండల కేంద్రంలో ప్రత్యేక స్పందన కార్యక్రమాల్లో ఆదివాసి గిరిజన సంఘం. వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో స్పందనని ముట్టడించడంతో అప్పుడు జిల్లా కలెక్టర్ మాడుగులు తాసిల్దార్ వారు ఆర్ సి నంబర్. 425/2023/ఏ/2023 నవంబర్ 1న నర్సీపట్నం ఆర్డిఓ ద్వారా ఆర్సి నంబర్ 1219/2023/జే/(జీ ఏ)23 నవంబర్ 18న జాయింట్ కలెక్టర్ కి నివేదిక అందజేశారు జాయింట్ కలెక్టర్ 2023 సంవత్సరంలో సిసిఎల్ ( భూమసిస్తులు కమిషనర్ వారి కార్యాలయానికి. ఉల్లావ రెవిన్యూను లో నమోదు చేయాలని. నివేదిక పంపించారు. నేటికీ సీసీఎల్ కార్యాలయంలో ఎటువంటి చర్యలు తీసుకోలేదు. ఈ విషయంపై ఐటీ మంత్రి నారా లోకేష్ కి. కేంద్ర తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో( పి జి ఆర్ ఎస్ ) 2025 ఆగస్టు 13 న ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఈ ఫిర్యాదును భూమి శిస్తుల కమిషనర్ వారి కార్యాలయం నుండి అనకాపల్లి జిల్లా కలెక్టర్ ని. ఉల్లావా రెవిన్యూ సమగ్రమైన దర్యాప్ చేసి రిపోర్టు ఇవ్వాలని ఆదేశించి ఉన్నారు. నేటికీ నెలలు గడుస్తున్న అనకాపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎటువంటి చర్యలు తీసుకోలేదు. తక్షణమే జాయింట్ కలెక్టర్ ఉన్నవా రెవిన్యూ గ్రామాన్ని సందర్శించి. సమగ్రమైన రిపోర్టు భూమి సిస్తులు కార్యాలయానికి సీసీఎల్ కు పంపించి ఆదివాసి గిరిజనులకు న్యాయం చేయాలని గ్రామ సచివాలయం వద్ద ఆందోళన నిర్వహించారు. చెయ్యకపోతే జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ముట్టడి కార్యక్రమం నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోసిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు కే గోవిందరావు. శాఖ కార్యదర్శి రాజు. వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు. మల్లు దేవుళ్ళు. అప్పలనాయుడు. గిరిజన మహిళా సంఘం నాయకులు సత్యవతి పాల్గొన్నారు.



## మహాలక్ష్మి అవతారంలో దుర్గమ్మ తల్లి

**చీడికాడ నీలగిరి వార్త ప్రతినిధి**

చీడికాడ సావిడి వద్ద ప్రతిష్టించిన దుర్గమ్మ శుక్రవారం మహాలక్ష్మీ అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. చిలికాడ దేవి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రతి ఏడాది విగ్రహాన్ని ప్రతిష్టించి పూజలు నిర్వహించిన అనంతరం చివరి రోజు వారే ఊరేగింపుతో నిమజ్జనం చేయడం గతకుండేళ్లుగా ఆనవాయితీగా వస్తుంది. చీడికాడ ఉత్సవ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు బోడ్డ కాయల కృష్ణ, సిరి సోలా మహేష్ , కామిరెడ్డి ఎరుకనాయుడు,కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నెలకొల్పిన అమ్మవారికీ నిత్యం భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తున్నారు. శుక్రవారం కావడంతో ప్రత్యేక పూజలు అమ్మవారికి నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలి రావడంతో ఆ ప్రాంతమంతా కిటకిటలాడింది. భక్తులకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఉత్సవ కమిటీ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది.



## పాఠశాల సెలవుల్లో పిల్లల భద్రత దృష్టి పెట్టాలి సీఐ అప్పలరాజు

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**



పాఠశాలలు సెలవు ఇవ్వడంతో పిల్లల పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని అనకాపల్లి జిల్లా చోడవరం సర్కిల్ ఇన్స్పెక్టర్ అప్పలరాజు సూచించారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పిల్లలు పాఠశాల సెలవులు ఎంతో ఆనందంగా గడపాలని కోరుకుంటారు. కానీ, ఈ సమయాల్లో జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలనీ. కాలువలు, నదులు, సముద్రతీర ప్రాంతాలు ప్రమాదకరమైనవిగా ఉంటాయనీ. పిల్లలు ఒంటరిగా ఈ ప్రదేశాలకు వెళ్లరాదనీ. పెద్దలు లేకుండా ఈతకు దిగకూడదనీ. నీటిలో ఆడుకుంటూ చెరువులు. వాగులు. నదులు. దాముల వద్దకురాకూడదనీ. అలలు, ప్రవాహాలు ఆకర్షణీయంగా కనిపించినా ప్రమాదకరంగా మారవచ్చు. కాబట్టి ఎల్లప్పుడూ పెద్దల పర్యవేక్షణలో మాత్రమే నీటి ప్రాంతాల దగ్గర ఉండాలన్నారు. అదేవిధంగా, అగ్ని ప్రమాదాల విషయంలో కూడా జాగ్రత్త అవసరమని ,పటాకులు కాల్చేటప్పుడు పెద్దలు దగ్గరలో ఉండాలనీ. అగ్గిపెట్టెలు, లైటర్లు, కొవ్వొత్తులు వంటి వస్తువులు ఆడుకోవడానికి కాదనే విషయాన్ని పిల్లలకు వివరించాలని. వంటగది దగ్గర ఆడరాదనీ. అగ్నితో ఆడుకోవడం చిన్న పొరపాటే అయినా పెద్ద ప్రమాదానికి దారితీస్తుందన్నారు.

సెలవులు సంతోషంగా గడిపే సమయంలో భద్రత కూడా అంతే ముఖ్యమని. "ముందు భద్రత %-% తరువాత ఆటపాట" అనే నియమం పాటిస్తే పిల్లలు ఆనందంగా, సురక్షితంగా సెలవులు గడపగలరన్నారు. ప్రతి తల్లి తండ్రి తమ పిల్లలను ఒక గంట కనిపెడుతూ జాగ్రత్తగా చూసుకోవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. చేయి కాలిన తర్వాత ఆకులు పట్టుకున్న చందంగా ప్రమాదం సంభవించిన అనంతరం బాధపడితే ఫలితం ఉండదని ప్రమాదాలు రాకుండా ముందుగానే చూసుకోవాలని ఆయన సూచించారు.

## శ్రీ దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దుర్గమ్మ కొలుపు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**




రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని సుభాష్ నగర్ యూత్ ఆధ్వర్యంలో శ్రీ దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దుర్గామాతకు దుర్గమ్మ కొలుపు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు కాలనీ వాసులు పాల్గొని భక్తిశ్రద్ధలతో అమ్మవారిని పూజించి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు ఇచ్చట సుభాష్ యూత్ సభ్యులు వార్డ్ సభ్యులు పాల్గొన్నారు.

## హెచ్ఐవి పై అవగాహన

**మాడుగుల/ చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**

జాతీయ ఎయిడ్స్ నిర్మూలన సంస్థ ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సమగ్ర ఆరోగ్య ప్రచార రథం ద్వారా ఎస్వీడీఎస్ తుంపాల ఏపీ సేక్స్ ప్రాజెక్టు మేనేజర్ కే మహాలక్ష్మి నాయుడు పర్యవేక్షణలో హెచ్ఐవి పై ప్రచార రథం ద్వారా మాడుగుల కమ్యూనిటీ హెల్త్ సెంటర్, పరిధిలోని జగనన్న సావిడి , నెయ్యిల వీధి,తో పాటు కేజేపురం,వంటర్లపాలెం, వడ్డాది, చోడవరం, గ్రామాలలో డిజిటల్ స్క్రీన్ ప్లే ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రాజెక్ట్ మేనేజర్ మహాలక్ష్మి నాయుడు మాట్లాడుతూ హెచ్ఐవి వైరస్ వ్యాధి అనేది మానవ శరీరంలో వ్యాధి నిరోధక శక్తిని హరించి వేస్తుందని తద్వారా వ్యక్తి ఆరోగ్యాన్ని క్షీణించి వేస్తుందని ప్రతి ఒక్కరు కూడా హెచ్ఐవి పై అవగాహన పెంచుకొని ఈ వ్యాధి భారీన పడకుండా ఎప్పటికప్పుడు రక్త పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఎవరికైనా రక్త పరీక్షలో హెచ్ఐవి పాజిటివ్ గుర్తించిన ఎడల ఎటువంటి సందేహం పడకుండా జిల్లా ఆరోగ్య కేంద్రాల్లో, ఏ ఆర్ టి సెంటర్ ద్వారా మెరుగైన మందులను పొందవచ్చునని తద్వారా వ్యక్తి జీవన ప్రమాణాన్ని మెరుగుపరచుకోవచ్చునని తెలిపారు. అంతేకాకుండా రోగులకు కౌన్సిలర్ తగినన్ని ఆరోగ్య సలహాలు కూడా అందించబడతాయన్నారు. కార్యక్రమంలో ఐ సి టి సి కౌన్సిలర్ మరిడేష్, ల్యాబ్ టెక్నీషియన్ గోవింద్, ఓ ఆర్ డబ్ల్యూ ఎం కుమారి, పి ఈ అన్నపూర్ణ,ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.




## స్వయం భూ కార్యసిద్ధి గణపతి ఆలయంలో సామూహిక లక్ష్మి గణపతి హెూమం

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**

రాష్ట్రంలోని స్వయం భూ దేవాలయాలు అన్నింటిలో అత్యంత మహిమాన్వితమైన, చరిత్ర ప్రసిద్ధి చెందిన అనకాపల్లి జిల్లా చోడవరం స్వయం భూ కార్యసిద్ది గణపతి దేవస్థానంలో ఆశ్వీయుజ శుద్ధ చవితి పర్వదినం పురస్కరించుకుని శుక్రవారం భక్తులు, మహిళలు, పుర ప్రముఖుల చే సామూహికంగా లక్ష్మి గణపతి హెూమం నిర్వహించారు. సర్వ శ్రేయోభివృద్ధికి వేకువ జామునే భక్తులచే మహా గణపతికి పురుష సూక్త విధానంలో పంచామృత అభిషేకములు, గణపతి అధర్వణ శీర్షం తో ప్రత్యేక పూజలు, అనంతరం సామూహిక లక్ష్మి గణపతి హెూమం నిర్వహించినట్లు ఆలయ ప్రధాన అర్చకులు కొడమంచలి వెంకట్రావు తెలియజేసారు. ఆశ్వీయుజ శుద్ధ చతుర్థి మహా విశేషమని ప్రధాన అర్చకులు తెలిపారు. ఉద్యోగ అవకాశాలు, దీర్ఘకాల కోరికలు, ఇబ్బందులు, గ్రహ బాధలు నుండి ఉపశమనం పొందడానికిలక్ష్మీ గణపతి హెూమం లో పాల్గొనడం ఉత్తమమని వేతపండితులు తెలియజేశారు.గణపతి అధర్వణశీర్షం, ఉపనిషత్ పారాయణ సంకల్పం చేసుకొని, సమస్యలు ఉన్నాయి అనుకున్న వారు సాయంత్రం వరకు ఉపవాసం ఉండి పారాయణం చేసుకోవాలి అని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో స్వయం భు శివాలయం చైర్మన్ గూనూరు సురేష్, ప్రధాన అర్చకులు కొడమంచలి షణ్ముఖ శాస్త్రి (శ్రీనివాస్), కొడమంచిలి చలపతిరావు, సంగీస విగ్నేష్, మహేష్, పట్టణ ప్రముఖ వేద పండితులు, ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్.వి.వి. సత్యనారాయణ మూర్తి, ఆలయ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు పసుమర్తి సాంభశివరావు, కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



## సురక్షిత ప్రాంతంలో ఉంటూ అవసరమైతే తప్ప బయటకు రావద్దు మండల తాసిల్దార్ చిరంజీవి

**మార్కాపురం సెప్టెంబర్ 26 నీలగిరి వార్తా ప్రతినిధి:**



మార్కాపురం మండల పరిసర ప్రాంతంలో వర్షం దంచి కొడుతుంది.వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. ఈ క్రమంలో మండలంలోని జమ్మనపల్లి లోతట్టు ప్రాంతంలో వరద నీరు రోడ్డుపై ప్రవహిస్తుంది. దీనితో వాహన రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. అవసరమైతే తప్ప ప్రజలు బయటకి రాకూడదని, ఆరుబయట ఉండరాదని, చెట్ల కింద ఉండకూడదని, సురక్షిత ప్రాంతంలో ఉండాలని, మండల తాసిల్దార్ చిరంజీవి ప్రజలను హెచ్చరిస్తున్నారు.